ప్రజాశక్తి

ఆదివారం 20 అక్టోబర్ 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

పత్తి రైతు డీలా!



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో ఈ ఏడాది పత్తి రైతులకు కష్టాలు వెంటాడుతున్నాయి. అధిక వర్షాలతో రైతులు అల్లాడుతున్నారు. జూన్ 15 నుంచి జులై 15లోగా పత్తి సాగు చేసిన ప్రాంతాల్లో మొదటి విడత పత్తి తీయడానికి సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో గత 10 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు పత్తికి నష్టం చేస్తున్నాయి. పత్తి త్వరలో చేతికి వస్తుందనుకున్న గ్రామాల్లో కొన్ని చోట్ల తీయడానికి సిద్ధంగా ఉన్నపత్తి నేలరాలిపోతోంది. పూత రాలిపోతోంది. కాయపగిలి విచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్న పరిస్థితుల్లో వర్షంతో తగిసి బూజు వచ్చి గుడ్డిపత్తిగా మారే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలా చేతికి అందాల్సిన తెల్లబంగారం ఎందుకు పనికిరాకుండా నల్లబంగారంగా మారిపోతుండటంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. తద్వారా ఎకరాకు తొలి దశలోనే రెండు క్వింటాళ్ల వరకు నష్టపోతున్నారు. క్వింటాళ్ పత్తికి కనీస మద్ధతు ధర ఈ ఏడాది రూ. 7521గా నిర్ణయించారు. అధిక వర్షాల వల్ల మొదటి విడతలోనే రైతులు ఎకరాకు రూ.15వేల వరకు నష్టపోతున్న పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఆగస్టు 31న గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో అధిక వర్షాలకు దాదాపు 20 వేల ఎకరాల్లో పత్తికి నష్టం జరిగింది. ఆ తరువాత కూడా వర్షాలు ఆగడం లేదు.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది 2.24 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. పత్తి సాధారణ విస్తీర్ణం 4 లక్షల ఎకరాలు కాగా ఈఏడాది కేవలం 2.24 లక్షల ఎకరాల్లోనే సాగు అయింది. పత్తి పైరుకు అధిక వర్షాలు, వరదలతో పాటు చీడపీడల బారిన పడి రైతులు తీవ్ర నష్టపోయారు. పంట నిలదొక్కుకుని చేతికి వచ్చిన ఉత్పత్తులను అమ్ముకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. విస్తీర్ణం తగ్గినా ధరలు కూడా ఆశాజనకంగా లేవు. గత ఏడాది క్వింటాలు ధర రూ.10 వేల నుంచి గరిష్టంగా రూ.12 వేల వరకు పలికింది. పొడవు రకం పత్తి కనీస మద్ధతు ధర రూ. 7521గా నిర్ణయించారు. పక్షం రోజుల క్రితం మార్కెట్ పత్తి ధర రూ.8 వేల నుంచి 9 వేల వరకు ఉండగా ప్రస్తుతం రూ.6500 నుంచి రూ.7 వేల వరకు పలుకుతోంది. అధిక వర్షాలతో దిగుబడి భారీగా తగ్గుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టామని రైతులు వాపోతున్నారు. కౌలు రైతులకు ఎకరాకు రూ.20 వేల అదనపు ఖర్చు కూడా అవుతోంది. తాజాగా సిసిఐ కొన్ని మార్గదర్శకాలను కూడా విడుదల చేశారు. తేమ శాతం 8 నుంచి 12 శాతం దాటితే పత్తి కొనుగోలు చేయబోమని సిసిఐ అధికారులు ప్రకటించారు. దీంతో రైతులు మరింత డీలా పడ్డారు. గత ఐదు నెలలుగా జూన్‌లో తప్ప మిగతా నాలుగు నెలల కాలంలో అవసరానికి మించి వర్షం కురిసింది. పల్నాడు జిల్లాలోనూ అధిక వర్షాలు నమోదవుతున్నాయి. దీంతో చేతికి అందివస్తున్న పత్తి నేలపాలు కావడం, నాణ్యత తగ్గడం వంటి నష్టాలను రైతులు ఎదుర్కొంటున్నారు.

అధిక వర్షాలతో తొలి విడత తీతలు నేలపాలు



కలెక్టరేట్ ఎదుట రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

గుంటూరులో కుండపోత

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో శనివారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం దాదాపు గంటకుపైగా కురిసిన వర్షంతో జనజీవనం ఎక్కడిక్కడ నిలిచిపోయింది. 10 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు శనివారం ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షంతో బెంబేలెత్తిపోయారు. గత నెలలో కురిసిన భారీ వర్షాలను తలపించే విధంగా రోడ్లు పూర్తిగా జలమయమయ్యాయి. పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ప్రాంగణాలు నీటితో నిండిపోయి విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. మురునీటి కాల్వలు పొంగిపొర్లాయి. వర్షం వెలిసిన తర్వాత అనేక ప్రాంతాలు నీటితో నిండిపోవటంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. లోతట్టు ప్రాంతాలను నీరు ముంచెత్తింది.

బాలల హక్కుల పరిరక్షణకు చర్యలు

- మహిళల అదృశ్యంపై పూర్తిస్థాయి వివరాలివ్వండి
- జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్

2లో



రాజధానిలో అభివృద్ధి పనులకు మళ్లీ శ్రీకారం

సిఆర్‌డిఎ భవనానికి సిఎం మరోసారి శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : ఐదేళ్ల క్రితం రాజధాని గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను సిఎం చంద్రబాబు నాయుడు శనివారం పున్ణ ప్రారంభించారు. ఉద్దండ్రాయునిపాలెం, రాయపూడికి మధ్యలో రూ.160 కోట్లతో ఏడు అంతస్తుల సిఆర్‌డిఎ కార్యాలయం నిర్మాణం గత ప్రభుత్వంలో నిలిచిపోయింది. దాని నిర్మాణం పూర్తికి మరోసారి సిఎం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం నిలిచిపోయిన అమరావతి రాజధానికి మళ్లీ ప్రాణప్రతిష్ట చేశామన్నారు. వారసత్వంగా వచ్చిన భూములను భవిష్యత్ తరాల కోసం ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారని, అమరావతి నిర్మాణం కోసం నేను ఒక్క పిలుపిస్తే 34,241 ఎకరాలను 29,881 మంది రైతులు ఇచ్చారని చెప్పారు. ప్రపంచంలోనే నంబర్ వన్ ల్యాండ్ పూలింగ్ చేసిన ఘనత తమదేనన్నారు. రాష్ట్రం కోసం రైతులు భూములిస్తే, గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టిందని, రాణీరుద్రమ దేవిలా మహిళలు పోరాడారని కొనియాడారు. రైతులకు కౌలు పెండింగ్ నిధులు రూ.170 కోట్లు ఇచ్చామని, రూ.225 కోట్లు త్వరలో ఇస్తామని చెప్పారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు పింఛను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, సిఆర్‌డిఎ కమిషనర్ భాస్కర్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, ఎస్పీ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

జ్యోత్స్న జ్ఞాపకాలు పదిలం

సంస్మరణ సభలో ప్రముఖులు

ప్రజాశక్తి - మంగళగిరి

తమ ఆత్మీయురాలు గుళ్లపల్లి జ్యోత్స్న జ్ఞాపకాలను పలువురు గుర్తుచేసుకున్నారు. ఆమెతో తమకు ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. ఆమె జ్ఞాపకాలు అందరి హృదయాల్లో పదిలంగా ఉంటాయన్నారు. అమరావతి బాలోత్సవ్ కమిటీ కార్యదర్శి, తరుణీతరంగాలు ప్రధాన కార్యదర్శి, సేఫ్ (స్టెప్ ఎహెడ్ ఫర్ ఈక్వాలిటీ) వ్యవస్థాపకురాలు, ప్రముఖ న్యాయవాది, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎపి బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్ర ప్రసాద్ సతీమణి గుళ్లపల్లి జ్యోత్స్న సంస్మరణ సభ శనివారం గుంటూరు జిల్లా మంగళగిరిలోని సికె కన్వెన్షన్లో జరిగింది. ఈ సభలో జ్యోత్స్న ఉద్యమ అనుభవాలను, స్మృతులను ఆమె ఆత్మీయులు అందరితో పంచుకున్నారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర నాయకులు అక్కినేని వనజ

2లో



సభికులు.. సభలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ, వడ్డే శోభనాద్రీశ్వరరావు, కెఎస్.లక్ష్మణరావు



మహానాడు వరద బాధితులకు పరిహారం ఇవ్వాలి

డిఆర్‌ఒకు ఎమ్మెల్సీ కెఎస్, సిపిఎం నేతల వినతి

ప్రజాశక్తి-గుంటూరు

తాడేపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్, మహానాడు ప్రాంతంలో వరదలకు సర్వస్యం కోల్పోయిన బాధితులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. ఈ మేరకు శనివారం డిఆర్‌ఒ పి.రోజాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అధిక వర్షాలు, కృష్ణానదికి వచ్చిన వదరల వల్ల సుందరయ్య నగర్, మహానాడు ప్రాంతాల్లో కరకట్ట అవతల వైపు సుమారు 2 వేల ఇళ్లు మునిగిపోయాయని, 4 రోజుల పాటు ప్రజలంతా సహాయ శిబిరాలు, బంధువుల ఇళ్లల్లో తలదాచుకోవాలస్సి వచ్చిందని చెప్పారు. వరద నీటి వల్ల ఇళ్లలోని సామానులు, ఆటోలు, మోటర్ బైకులు, ఫ్రిజ్‌లు, వాషింగ్‌మిషన్లు తదితర వస్తువులన్నీ పాడైపోయాయన్నారు. రెవెన్యూ అధికారులు, కార్పొరేషన్ సిబ్బంది పరిశీలించి వెళ్లారని, నష్టపరిహారానికి ఆర్జీలు మూడు సార్లు పెట్టినా సుమారు 300 కుటుంబాలకు నష్టపరిహారం ఇంత వరకు

2లో

కొండచిలువ హతం



ప్రజాశక్తి - తాడేపల్లి

ఉండవల్లిలో కొద్ది రోజులుగా రైతులకు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న కొండచిలువను స్థానిక చిన్న ఆంజనేయస్వామి గుడి సమీపంలో ఓ అపార్ట్మెంట్ దగ్గర శనివారం గుర్తించారు. సుమారు పది అడుగులున్న కొండచిలువను స్థానికులు కొట్టి చంపారు.

కేసానుపల్లిలో కొండచిలువ కలకలం

ప్రజాశక్తి - దాచేపల్లి

మండలంలోని కేసానుపల్లి శివాలయం బజార్లోని చెట్ల పొదల్లో శుక్రవారం రాత్రి కొండ చిలువ సంచారం స్థానికులను భయాందోళనలకు గురిచేసింది. తర్వాత కనిపించకుండా పోవడంతో స్థానికులు కంగారు పడుతున్నారు. అటవీశాఖాధికారులు సత్వరం స్పందించి కొండచిలువను పట్టుకోవాలని కోరుతున్నారు.



తెగుళ్లను యాప్‌లో నమోదు చేయండి

ప్రజాశక్తి - అచ్చంపేట

గులాబీ రంగు, కాయ తోలిచే, రసంపీల్చే పురుగులు వర్షాలకు పత్తి పంటలకు అపార నష్టం కలిగిస్తాయని, వీటి నివారణపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఎం.శివకుమారి అన్నారు. క్రోసూరు సబ్ డివిజన్ పరిధిలోని అచ్చంపేట, క్రోసూరు, అమరావతి, బెల్లంకొండ, రాజుపాలెం మండలాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యాన సహాయకులు బహుళ ప్రయోజన విస్తరణ అధికారులకు అచ్చంపేటలోని రైతు సేవా కేంద్రంలో శనివారం శిక్షణిచ్చారు. కంది, వరి పొలాలను పరిశీలించి సమగ్ర పంట యాజమాన్యం పద్ధతుల గురించి వివరించాలని, తెగుళ్లు, చీడపురుగుల వివరాలను యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని చెప్పారు. ఎలుకల నివారణకు బ్రహ్మోలిడియన్ మందు పంపిణీ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు ప్రవీణ్, వి.హనుమంతరావు, పి.వెంకటేశ్వర్లు, అహ్మద్, వి.వేణుగోపాల్, డి.కృష్ణయ్య, పివి నరసయ్య పాల్గొన్నారు.



విద్యార్థినికి నగదు అందజేస్తున్న సుబ్బారావు తదితరులు

పేద విద్యార్థినికి ఆర్యవైశ్య సంఘం వితరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆర్యవైశ్య పేద విద్యార్థులకు జిల్లా ఆర్యవైశ్య సంఘం అండగా ఉంటుందని అధ్యక్షులు అత్తులూరి సుబ్బారావు అన్నారు. గుంటూరు విజ్ఞాన్ కళాశాలలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పిడుగురాళ్లకు చెందిన బచ్చు గంగోత్రి డిప్లమాలో ప్రతిభ చాటి ఉచిత సీటు సాధించినా డబ్బులేక చదువు ఆపే పరిస్థితి వచ్చింది. ఈ నేపథ్యంలో పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మిస్టర్ గ్రాండ్ రెడీమేడ్స్ అధినేత అత్తులూరి సుబ్బారావు సంఘం ఆధ్వర్యంలో రూ.32 వేలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో తన మిత్రులు,సన్నిహితులు స్నేహితులు, ద్వారా ఇప్పటికి సంఘం ఆధ్వర్యంలో రూ.కోటి సహాయం చేశామన్నారు. సేవలను మరింత విస్తృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో టి.రామకృష్ణ, టి.కోటేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, డి.విజయ్, ఆర్.మురళికృష్ణ, సిహెచ్.సురేంద్ర, వి.ప్రభాకర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ అథ్లెటిక్ ఛాంపియన్ తమిళనాడు



ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యునివర్సిటీ వేదికగా మూడ్రోజులపాటు జరిగిన 35వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో తమిళనాడు ఓవరాల్ ఛాప్‌గా నిలిచింది. బాలుర విభాగంలో, బాలికల విభాగంలోనూ తమిళనాడు అథ్లెట్లు అత్యధిక పాయింట్లు సాధించి రికార్డు సృష్టించారు. అండర్-14, 16, 18, 20 కేటగిరీల్లో ఆరు రాష్ట్రాల నుండి క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు. తమిళనాడు 347 పాయింట్లతో అగ్రభాగాన నిలిచింది. బాలుర ఓవరాల్ ఛాంపియన్షిప్‌ను 124 పాయింట్లతో బాలికల ఓవరాల్ ఛాంపియన్షిప్‌ను 223 పాయింట్లు తమిళనాడు అథ్లెట్లు గెలుచుకున్నారు. బాలుర వ్యక్తిగత ఛాంపియన్షిప్‌ను అండర్-14 విభాగంలో రాథోడ్ కార్తీక్ (తెలంగాణ), అండర్-16 విభాగంలో ఆయుష్ ప్రాంజల్ (కర్ణాటక), అండర్-18 విభాగంలో దయానంద్ దుంపాన్వర్ (కర్ణాటక), అండర్-20 విభాగంలో షేక్ రోషన్ (ఆంధ్రప్రదేశ్) ఛాంపియన్షిప్‌ను గెలుచుకున్నారు. బాలికల వ్యక్తిగత ఛాంపియన్షిప్‌ను అండర్-14 విభాగంలో ఆర్తి ఎస్.కె (తమిళనాడు), అండర్-16 విభాగంలో డింపుల్ మహాశ్రీ లక్కోజు (ఆంధ్రప్రదేశ్), అండర్-18 విభాగంలో స్తుతి శెట్టి (కర్ణాటక), అండర్-20 విభాగంలో శ్రీనివాస్ ఎస్.కె (తమిళనాడు) గెలుచుకున్నారు. విజేతలకు పోటీల నిర్వాహక కార్యదర్శి ఎ.గౌతమ్ కిరణ్, వర్సిటీ వ్యాయామ విద్య డైరెక్టర్ పిపిఎస్ పాల్‌కుమార్, అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈసీ మెంబర్ ఎ.హైమావతి, జాయింట్ సెక్రటరీ ఎవి. రాఘవేంద్రరావు, తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ కె.సారంగపాణి, మాజీ ఇంటర్నేషనల్ అథ్లెట్ శ్రీనివాస్, అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా టెక్నికల్ అఫీషియల్ శ్రీనివాస రావు, టెక్నికల్ కమిటీ చైర్మన్ ఎం.నారాయణరావు, ఏపీ అథ్లెటిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.మధుసూదన్‌రావు ట్రోఫీలను అందజేశారు.

బాలల హక్కుల పరిరక్షణకు చర్యలు

- మహిళల అదృశ్యంపై పూర్తిస్థాయి వివరాలివ్వండి
- జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్

ప్రజాశక్తి - గుంటూరు

రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు ముఖ్యంగా చిన్నారుల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ విజయ భారతి సయాని ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మిని శంకరన్ హాలులో జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌తో కలసి అధికారులతో సమావేశమయ్యారు. విద్యా సంస్థల్లో, వసతి గృహాల్లో మెరుగైన మౌలిక సౌకర్యాలు, విద్య, భోజనం, భద్రత పూర్తి స్థాయిలో కల్పించాలన్నారు. వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. యాచక వృత్తిలో ఉన్న వారికి షెల్టర్ హోంలు సరిగా నిర్వహించాలన్నారు. మహిళల మిస్సింగ్ కేసులపై పూర్తి స్థాయిలో వివరాలు అందించాలని, ఎన్‌జిఒల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశు గృహాలు, షెల్టర్ హోంల జాబితా అందించాలని చెప్పారు. దేశంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ మాత్రమే ఉందని, మానవ హక్కుల సంఘాలు, సంస్థల పేరుతో ఎవరైన బ్లాక్ మెయిల్‌కు పాల్పడితే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కమిషన్‌కు ప్రతిరోజూ దేశ వ్యాప్తంగా 500 ఫిర్యాదులు, నెలకు దాదాపు లక్షా 50 వేల ఫిర్యాదు వస్తాయని చెప్పారు. వీటిల్లో 60-70 వేల వరకు అర్జీలు సర్వీస్ మ్యాటర్‌కు సంబంధించి, సరైన అధికారిని సంప్రదించనివి, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నవి తదితర కారణాలతో డిస్మిస్ అవుతున్నాయన్నారు. జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాన్ని పరిశీలించామని, తాము గుర్తించిన అంశాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. అనంతరం వారు తీసుకున్న చర్యలను పరిశీలించి పూర్తి స్థాయిలో కమిషన్ నివేదికను అందిస్తుందన్నారు.



అవసరం మేరకు ఎరువుల నిల్వలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎరువుల నిల్వలు అవసరం మేరకు ఉన్నాయని ఎడిఎ పి.మస్తానమ్మ అన్నారు. నరసరావుపేట పట్టణంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్రబాబుతో కలిసి శనివారం తనిఖీ చేశారు. నరసరావుపేట మండలంలో రైతు సేవా కేంద్రాల్లో, వ్యవసాయ పరపతి సహకార సంఘాల ద్వారా ప్రైవేటు ఎరువుల డీలర్ల వద్ద ఎరువులను అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

అభివృద్ధి పనులకు ఎంపీ శంకుస్థాపన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

గ్రామ పంచాయతీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా కంకణాలపల్లి, వెన్నాదేవి, బగుబండ, కందులువారిపాలెం, గోగులపాడు, రెంటపాళ్ల, పాకాలపాడు గ్రామాల్లో 77 లక్షల ఉపాధి హామీ నిధులతో పాఠశాల ప్రహారీలు, సీసీ రోడ్లు, సిసీ డ్రెయిన్ల పనులను ప్రారంభించారు. కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వావిలాల కాలనీ వాసులు కోరు. శ్మశానానికి వెళ్లేందుకు వంతెన నిర్మించాలని, ఇళ్ళు రిజిస్ట్రేషన్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని, బస్టాప్ ఏర్పాటు చేయాలని విన్నవించారు.

ప్రజాశక్తి - నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లులో రూ.20 లక్షలు, అడ్డరోడ్డులో రూ.10 లక్షలతో సిసి రోడ్లు, డ్రెయినేజీలకు ఎంపీ శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే ఎంపీ నిధులు మంజూరు చేసి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

జ్యోత్స్న జ్ఞాపకాలు పదిలం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ మహిళల్లో చైతన్యం కోసం తుదివరకూ జ్యోత్స్న కృషి చేశారని కొనియాడారు. మాజీ ఎంఎల్‌ఎ పాటూరు రామయ్య మాట్లాడుతూ మహిళల శ్రేయస్సుకు నిరంతరం పనిచేసిన జ్యోత్స్న మరణం మహిళా ఉద్యమాలకు తీరనిలోటన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ వామపక్ష ఉద్యమానికి చేయూతనిచ్చిన జ్యోత్స్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎం.జయకర్, ఎంబివికె కార్యదర్శి పి.మురళీకృష్ణ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ ఎస్.సుధాకర్, డాక్టర్ ఖలీల్, న్యాయవాలు రమేష్, పి.శ్రీనివాసరావు, సేఫ్ సభ్యులు జగతి, శేషారత్నం, బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు, హైకోర్టు న్యాయవాది ఎం.సుబ్బారావు, బి.శ్రీనివాసరావు, జి.రామారావు, సిహెచ్.ఆశాలత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, వై.వెంకటేశ్వరరావు, ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల కార్యదర్శులు డి.వి.కృష్ణ, పాశం రామారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు. స్వరాలయ సేవా సంస్థ తరపున జోత్స్నపై రాసిన గేయాన్ని ఆమె భర్త సుంకర రాజేంద్రప్రసాద్‌కు రచయిత వడ్లమూడి పద్మ జ్ఞాపికగా అందజేశారు. ముందుగా జ్యోత్స్న జీవిత చరిత్రపై వీడియో ప్రదర్శించారు.

మహానాడు వరద బాధితులకు పరిహారం ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

అందలేదని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేను కలిసి సమస్యను వివరించామని, స్థానిక తహసీల్దార్, కార్పొరేషన్ సిబ్బంది పరిశీలించి వెళ్లినా ఇంత వరకు నష్టపరిహారం ఇవ్వలేదని తెలిపారు. విజయవాడ బుడమేరు వరదల్లో నష్టపోయిన వారికి ఇచ్చినట్లే రూ.25 వేలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఆర్‌డిఒ స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు వై.కష్ణకాంత్, ఉష, బ్రమరాంబ, జ్యోతి, లక్ష్మీబ్రమరాంబ, భాగ్యలక్ష్మీ ఉన్నారు.

17వ రోజుకు బాధిత ఉద్యోగులు, కార్మికుల నిరసన



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాజకీయ వేధింపుల్లో భాగంగా తొలగింపునకు గురైన మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం ఉద్యోగులు, కార్మికులు తమను విధుల్లోకి తీసుకోవాలని 17 రోజులుగా చేస్తున్న ఆందోళన కొనసాగుతోంది. తమను విధుల్లోకి తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న 2 నెలల వేతనాలు చెల్లించాలని, అప్పటివరకు పోరాటం విరమించేంది లేదని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా శనివారం 5వ రోజు రిలేదీక్షకను డివైఎఫ్ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎస్.ఆంజనేయరాజు ప్రారంభించారు. దీక్షాపరులకు దండలేసిన ఆయన మాట్లాడుతూ వైసిపి అరాచకాలను విమర్శించిన టిడిపి ఇప్పుడు అంతకు మించి అరాచకాలు చేస్తోందని మండిపడ్డారు. వేధింపులు తాళలేక 40 మంది రాజీనామాలు చేయగా 15 మంది ఏపీ మున్సిపల్ ఎంప్లాయీస్ - వర్కర్స్ (సిఐటియు) యూనియన్ ఆధ్వర్యంలో పోరాడుతున్నారని చెప్పారు. అయినా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించక పోవడం దుర్మార్గమన్నారు. పార్టీలు మారిన ప్రతిసారీ చిరుద్యోగులు, కార్మికులపై రాజకీయ వేధింపులు సాగించే సంస్కృతిని ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు విడనాడాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, ఇంజినీరింగ్ విభాగం పట్టణ అధ్యక్షులు షేక్ చిన్న అల్లాబక్షు, బి.నాగమల్లేశ్వరి, ఎస్.రమాదేవి, షేక్ మహబూబ్ సుభాని, షేక్ మహబూబ్ బాషా, షేక్ సైదా, పి.రమణ, ఎ.పద్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గుంటూరు, పల్నాడు 3
ఆదివారం 20 అక్టోబర్ 2024

రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - దాచేపల్లి :అద్దంకి నుండి హైదరాబాదు వెళ్లే రహదారిపై రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి గాయాలైన సంఘటన శనివారం దాచేపల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాచర్ల క్రాస్ రోడ్ వద్ద ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో ఇద్దరు గాయాల పాలయ్యారు. వీరి పరిస్థితి విషమంగా ఉందని, వివరాలు తెలియాల్సి ఉందన్నారు. పట్టణంలోని ఇరికేపల్లి గ్రామానికి వెళ్లే నాగిరెడ్డి స్థూపం వద్ద అద్దంకి వైపు నుండి హైదరాబాదు కు వెళ్తున్న బైకు రోడ్డు క్రాస్ చేస్తున్న మరొక బైక్ ఢీకొనడంతో బైక్ మీద ఉన్న వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఒకరు పిల్లి నవీన్ రామాపురంకి చెందిన వ్యక్తిగా, మరొకరు పసుపులేటి అభినవ్ గుర్తించారు.

IN THE COURT OF THE XITH ADDL. DISTRICT JUDGE :: TENALI
I.A. NO. 448/2024
D.O.P. 1289/2023

Between :
Pilli Naga Venkata Harsha .... Petitioner
and
Pilli Santosh .... Respondent

పై నెంబరు కేసులో పిటీషనరు మీకు పిల్లి సంతోష్, తండ్రి : దేవదానం, నియర్ : NSSM హైస్కూల్, తేలప్రోలు రోడ్డు, ఐతానగర్, తెనాలి. పలుమార్లు డైవోర్స్ నోటీసులు పంపినను మీరు తీసుకోలేదు. సదరు జిల్లా కోర్టువారు ఈ నెల 28-10-2024వ తేదీకి వాయిదా అయివ్వుది. కావున ది. 28-10-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు పైన పేర్కొన్న కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకోవలసినది. మీరు హాజరు కానిచో కోర్టువారు ఏకపక్ష నిర్ణయం తెలియజేయును.

తెనాలి
ది.19-10-2024

ఇట్లు
మెరుగోలు బాబావలి,
అడ్వకేటు, తెనాలి.
Cell : 98483 6353

మహారాజ శ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో
I.A.NO.300/2022
I.A. NO : 301/2022
I.A.NO. 3022022
O.S NO: 85/2014

బిట్వీన్
అలపర్తి విజయలక్ష్మి ..... పిటీషనర్/వాది
vs
1.అతోట ప్రసాద్, 2. అత్తోట ప్రభాకర రావు
3. అత్తోట రమాదేవి, 4. అత్తోట పావని
5. అత్తోట జోషిత 6. అత్తోట జోషి
.... రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

To,
1.అతోట ప్రసాద్, 2. అత్తోట ప్రభాకర రావు
3.అత్తోట రమాదేవి, 4. అత్తోట పావని
5.అత్తోట జోషిత, 6. అత్తోట జోషి
5,6 వాళ్లు మైనర్లు అయినందున వారి తల్లిగారైన అత్తోట పావని గారు మైనర్ గార్డియన్ గా ఉన్నారు నివాసం అమీనాబాద్ గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు గల పిటీషన్‌లో శ్రీకోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తము ది 21-10-2024 వ తేదీకి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని:లకు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హజరయి మి యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలయును.లేనిచో మీ పై పరోక్షముగా తీర్మానించబడుననీ ఇందు మూలముగా తెలియ జేయడమైనది .

కోర్టు వారి ఉత్తర్వులమేరకు
వాయిదా తేదీ. 21.10.2024

శ్రీ బి.ఎల్. చిన్నయ్య గారు
పిటీషనర్/వాది తరుపు న్యాయవాది,
సత్తెనపల్లి.
సెల్ :9848771757

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
H.M.O.P. 180/2024

బిట్వీన్
దేవరకొండ వెంకటరమణ ...పిటీషనర్
ఎదిరి
దేవరకొండ అనూరాధ ..... రెస్పాండెంట్

టు,
దేవరకొండ అనూరాధ, భర్త : వెంకటరమణ, తండ్రి : కొలమచలమ గురు ప్రసాదు, డోర్ నెం.1-6-49, పురుషోత్తంవారి వీధి, నాజరుపేట, తెనాలి.

పై నెంబరులో పిటీషనర్ మీపై సదరు కోర్టులో విడాకుల నిమిత్తం పిటీషను దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది. 1-11-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 1-11-2024

జంధ్యాల శివ గణేష్,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
తెనాలి.
సెల్ : 78930 96457

మహారాజ శ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S NO. 691/2021

బిట్వీన్
అరె పద్మావతి ... వాది
vs
అనుముల కృపాలారెడ్డి ..... ప్రతివాది

To,
అనుముల కృపాలరెడ్డి తండ్రి వెంకటరెడ్డి,
ఆర్/ఓ అంకిరెడ్డి పాలెం గ్రామం,గుంటూరు రూరల్ మండలం, గుంటూరు జిల్లా

పై నెంబరు గల దావా లో శ్రీ కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తము ది 24-10-2024 వ తేదీకి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టు లో ఉదయం 10.30 ని:లకు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హజరయి మి యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలయును.లేనిచో మీ పై పరోక్షముగా తీర్మానించబడుననీ ఇందు మూలముగా తెలియ జేయడమైనది .

కోర్టు వారి ఉత్తర్వులమేరకు
వాయిదా తేదీ. 24.10.2024

శ్రీ చిట్టా విజయభాస్కరరెడ్డి,
వాది తరుపు న్యాయవాది,
సత్తెనపల్లి.
సెల్ :9440226993

మల్లకంబ క్రీడలో తెనాలి విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్


మల్లకంబ క్రీడను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

అక్టోబర్ 17 ,18 ,19న బాపట్ల వివేకా నంద భవన్ లో నిర్వహించిన మల్లకంబ క్రీడ వర్క్ షాప్ లో కొత్తపేట శ్రీ రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు మూడు రోజుల శిక్షణ పూర్తి చేసుకున్నట్లు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చిలక సుందరరావు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రముఖ మల్లకంబ క్రీడ శిక్షకులు పద్మశ్రీ ఉదయ విశ్వనాథ్ దేశ్ పాన్డే ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ శిబిరంలో 12 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ప్యారిస్ ఒలంపిక్స్ లో మల్లకంబ క్రీడ ప్రదర్శననిచ్చిన పాండే వద్ద తమ పాఠశాల విద్యార్థులు శిక్షణ తీసుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థులను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద కుమారి, కొడాలి గోవర్ధన ఉపాధ్యాయులు, తల్లితండ్రులు అభినం దించారు.

కోర్టు నోటీసు
మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టు :: సత్తెనపల్లి
ఐ.ఎ. 921/ 2023 ఇన్ ఓ.యస్. 112/2015

బిట్వీన్:
యార్లగడ్డ తిరుమల వెంకట రమణమ్మ
అలియాస్ వెంకటరమణ ....పిటీషనరు / వాది
మరియు
1.గుంటుపల్లి దినకర్
2. గుంటుపల్లి ప్రత్యూష ...రెస్పాండెంట్లు-ప్రతివాదులు

టు:
1వ రెస్పాండెంట్ : గుంటుపల్లి దినకర్
తండ్రి (లేటు) రామచంద్రరావు
2వ రెస్పాండెంట్ : గుంటుపల్లి ప్రత్యూష
తండ్రి (లేటు) రామచంద్రరావు
1,2 రెస్పాండెంట్లు ఇరువురి నివాసము
కేరాఫ్ గుంటుపల్లి వెంకటలక్ష్మి
డోర్.నెం. 1-9-1, మెడ్‌ప్లస్ మెడికల్ షాపు వెనుక, యస్.వి.యన్. కాలని, మెయిన్‌రోడ్డు, గుంటూరు
ప్రస్తుతం 1,2 రెస్పాండెంట్లు ఇరువురి నివాసము
డోర్.నెం. 1-130, కేరాఫ్ పచ్చాపేరయ్య
అలియాస్ పచ్చా వెంకట్రావు, కంకణాలపల్లి గ్రామం
సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరుగల ఐ.ఎ.లో పిటీషనరు/వాది డిక్రి షెడ్యూలు ఆస్తులను భాగపంపిణీల నిమిత్తం ఫైనల్ డిక్రీ పిటీషన్ దాఖలు చేసియుండగా రెస్పాండెంట్స్ అయిన మీకు కోర్టుద్వారాను, పోస్టల్ ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పై రెండు అడ్రసులకు పంపిననూ మీరునోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచూ త్రిప్పిపంపుచున్నందున, కోర్టువారిని మేము కోరియున్నందున పేపరులో ప్రకటన చేయుట ద్వారా తెలియజేయమనగా ఇందుమూలముగా తెలియ జేయు చున్నాను. పైకోర్టులో మీహాజరు నిమిత్తం ది. 15.11.2024వ తేదీ ఉ.10.30 ని॥లకు స్వయముగా కాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని పైకోర్టువారి ఎదుట హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించ బడును.

(కోర్టు వారు ఉత్తర్వులమేరకు)
వాయిదా: 15.11.2024
సత్తెనపల్లి
తేది: 19.10.2024

పిన్నమనేని పాములయ్య
పిటీషనరు / వాది తరపు అడ్వకేటు,
సత్తెనపల్లి.
సెల్ నెం.9989484950

కోర్టు నోటీసు
మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టు :: సత్తెనపల్లి
ఐ.ఎ. 1193 / 2024 ఇన్ ఓ.యస్. 112/2015

బిట్వీన్:
యార్లగడ్డ తిరుమల వెంకట రమణమ్మ
అలియాస్ వెంకటరమణ ....పిటీషనరు / వాది
మరియు

టు:
1.గుంటుపల్లి దినకర్
2. గుంటుపల్లి ప్రత్యూష.. రెస్పాండెంట్లు-ప్రతివాదులు
1వ రెస్పాండెంట్ : గుంటుపల్లి దినకర్
తండ్రి (లేటు) రామచంద్రరావు
2వ రెస్పాండెంట్ : గుంటుపల్లి ప్రత్యూష
తండ్రి (లేటు) రామచంద్రరావు
1,2 రెస్పాండెంట్లు ఇరువురి నివాసము
కేరాఫ్ గుంటుపల్లి వెంకటలక్ష్మి
డోర్.నెం. 1-9-1, మెడ్‌ప్లస్ మెడికల్ షాపు వెనుక, యస్.వి.యన్. కాలని, మెయిన్‌రోడ్డు, గుంటూరు
ప్రస్తుతం 1,2 రెస్పాండెంట్లు ఇరువురి నివాసము
డోర్. నెం. 1-130 కేరాఫ్ పచ్చాపేరయ్య
అలియాస్ పచ్చా వెంకట్రావు, కంకణాలపల్లి గ్రామం
సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరుగల పిటీషనరు/వాది డిక్రీ షెడ్యూలు ఆస్తులను భాగపంపిణీల నిమిత్తం ఫైనల్ డిక్రీ పిటీషన్ దాఖలు చేసియుండగా యిందు అడ్వకేట్ కమీషనర్‌ను నియమించి షెడ్యూలు ఆస్తులను భాగపంపిణీలు చేయుటకు పై నెంబరు ఐ.ఎ పిటీషన్ దాఖలు చేయగా రెస్పాండెంట్స్ అయిన మీకు కోర్టుద్వారాను, పోస్టల్ ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పై రెండు అడ్రసులకు పంపిననూ మీరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచూ త్రిప్పిపంపుచున్నందున, కోర్టువారిని మేము కోరియున్నందున పేపరులో ప్రకటన చేయుట ద్వారా తెలియజేయమనగా ఇందుమూలముగా తెలియజేయుచున్నాను. పై కోర్టులో మీ హాజరు నిమిత్తం ది. 15.11.2024వ తేదీ ఉ.10.30 ని॥ లకు స్వయముగా కాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని పైకోర్టువారి ఎదుట హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారు ఉత్తర్వులమేరకు)
వాయిదా: 15.11.2024
సత్తెనపల్లి
తేది: 19.10.2024

పిన్నమనేని పాములయ్య
పిటీషనరు / వాది తరపు అడ్వకేటు,
సత్తెనపల్లి.
సెల్ నెం.9989484950

ఒకర్ని కాపాడబోయి మరొకరు గల్లంతు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

కాలువలో కొట్టుకుపోతున్న వ్యక్తిని కాపాడబోయి మరో వ్యక్తి గల్లంతయిన సంఘటన మండలంలోని గుత్తికొండ గ్రామ సమీపంలో గల ఎన్ఎస్‌పి కాలవ వద్ద శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జూలకల్లు గ్రామనికి చెంది గుదె శ్రీనివాసరావు మరియు పాటిబండ్ల కిట్టులు ఇరువురు 32 రోజుల క్రితం అయ్యప్ప మాల ధరించారు. రోజు మాదిరిగానే తోటి స్వాములతో కలిసి ఎన్ఎస్‌పి కాలవలో స్నానానికి వెళ్ళారని స్నానం చేసే క్రమంలో పాటిబండ్ల కిట్టు అదుపుతప్పి కాలువ లోపలకి పడిపోవడంతో గుదె శ్రీను(32) కాపాడేందుకు ప్రయత్నించి కాలువలో పడిపోయాడని పక్కనే ఉన్న మిగిలిన వారు ఇరువురిని కాపాడేందుకు ప్రయత్నించేందుకు ఒక తాడును అందివ్వగా పాటిబండ్ల కిట్టు తాడు సహాయంతో కాలువలో నుండి బయటకి రాగా గుదె శ్రీను గల్లంతుఅయినట్లు తెలియజేశారు. గుదే శ్రీను కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు. శ్రీనుకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారని పట్టణ ఎస్సై మోహన్ తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు పేర్కొన్నారు.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
H.M.O.P. 184/2024

బిట్వీన్
దండే సీత, భర్త: శివయ్య, అంగలకుదురు ...పిటీషనర్
ఎదిరి
దండే శివయ్య తండ్రి : తిరుపతయ్య, అంగలకుదురు
..... రెస్పాండెంట్

టు,
దండే శివయ్య, తండ్రి : తిరుపతయ్య, కేరాఫ్ వెలగా సాంబ్రాజ్యలక్ష్మి, డోర్ నెం. 10-6, అంగలకుదురు గ్రామం, తెనాలి మండలం.

పై నెంబరులో పిటీషనర్ మీపై సదరు కోర్టులో విడాకుల నిమిత్తం పిటీషను దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది. 4-11-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 4-11-2024

జంధ్యాల శివ గణేష్,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 78930 96457

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S. 1043/2023

Between:
BANK OF BARODA, **Dwarakanagar Main Branch,** Dwarakanagar, Visakhapatnam,
Rep. by its Chief Manager
...Plaintiff-Bank
And:
Sri Vinay Chauhan & Another
...Defendants

SUMMONS

To,
D-1:Sri Vinay Chauhan,
S/o.Pukhraj Singh, Hindu,
aged about 30 years,
R/at D.No.50-2-7, Gandhi Nagar,
Near Radha Hospital, P & T Colony,
Visakhapatnam-530013.
D-2:Sri Narendar Kumar Joshi,
S/o. Natwarlal Joshi, Hindu,
aged about 46 years, R/at D.No.3-547,
Undavalli, Guntur-522501.

Please take notice that the above named plaintiff-bank has instituted the above suit against both of you for recovery of an amount of **Rs.7,07,938-74ps** and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **06-11-2024** for your appearance on that day **10:30 A.M**. you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.

(By Order of the Hon'ble Court)
SUNKARA PADMAJA,
N. TARAKESWARA RAO
Advocates, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.P.36/2024

Between:
Sri Netala Kiran Kumar
...Petitioner
And:
M/s. Rayapati Overseas &
4 others ...Respondents

NOTICE

To,
R-3: Sri Srikanth,
Managing Partner
M/s. Rayapati Overseas,
Office at 4/2, Lakshmipuram,
Ashok Nagar, Guntur-522002.
R-4: Sri Venkat, Employee of
M/s. Rayapati Overseas,
Office at 4/2, Lakshmipuram,
Ashok Nagar, Guntur-522002.

Please take notice that the above named petitioner filed the above I.P. against the respondents to declare him as insolvency person under section 10 of Provincial Insolvency Act and the matter stands posted to **05-11-2024** for your appearance either in person by an authorized representative at **10:30 A.M.** before the Hon'ble Court of the II Addl. Senior Civil Judge at Visakhapatnam failing which the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
MD. SHAREEF,
Advocate, Visakhapatnam,
Cell: 9985753810.

General Notice
IN THE COURT OF THE PRL.CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
S.O.P No.77/2024

Between:
Chilaka Emmanuel, S/o. Late David,
R/o. Door No. 18-25-23/1,
Sevasangamvari Street,
Anandapeta, Guntur,
2) Dunna Suneetha, W/o. David,
R/o. Door No. 4-108, Budampadu Village,
Guntur Rural Mandal, Guntur Dist
.... Petitioners
And
The Regional Provident Fund Commissioner, Sub Regional Office and O/o. 3rd Line, Krishna Nagar, Guntur
..... Respondent

పై నెంబరు O.P లోని పిటీషనర్లు, చిలకా మోషే, లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ప్రైవేటు లిమిటెడ్ నందు సెక్యూరిటీగార్డు గా పని చేస్తూ మరణించి నందున అతని యొక్క డెత్ బెనిఫిట్స్ అయిన P.F.వగైరాలను రెస్పాండెంటు వారి వద్ద నుంచి పిటీషనర్లు పొందుటకై వారసత్వ సర్టిఫికెట్ కొరకు దాఖలుచేయగా శ్రీకోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తము ది: 08-11-2024కి వాయిదావేసినారు. కావున ఆరోజున ఉ.గం. 10-30ని.లకు ఆక్షేపణలు ఉన్నవారు పై కోర్టు వారి యెదుట హజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకోనగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 08-11-2024.

సానికొమ్ము సుబ్బారెడ్డి,
పిటీషనర్లు తరపు న్యాయవాది, గుంటూరు.

Notice
IN THE COURT OF THE PRL.SESSIONS & DIST.JUDGE:: GUNTUR
Crl.M.P.No:620/2024

Between :
Peri Amrutha Roy…Petitioner/ Appellant
And
The State,Rep.by it's Public Prosecutor,High Court of Andhra Pradesh,Amaravathi and Others
…Respondents

To,
R-6: Balijepaili Gayudu, S/o. Bhushanam, Balayesu nagar, Takkellapadu Village, Peddakakani (Md), Guntur Dt.

పై నెంబరు క్రిమినల్ అప్పీలులో 6వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయ మని ది:07-11-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపు కొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:07-11-2024

కొండూరి నందకిషోర్,
పిటీషనరు/అప్పీలెంటు తరపు అడ్వకేట్,
గుంటూరు.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No: 509/2015
IN
O.S.No: 18/2002

నర్రా దేవసహాయరావు .... పిటిషనర్
Vs
నర్రా వెంకట రాయుడు వగైరాలు..... రెస్పాండెంట్స్

To
R19) కొమటినేని పద్మావతి
W/o జగన్నాథరావు
గురజాల పట్టణం, పల్నాడు జిల్లా

పై నంబర్ దావాలో పిటీషనరు ఫైనల్ డిక్రీ పాస్ చేయమని కోరుతూ పిటిషన్ దాఖలా చేసి మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపిననూ తీసుకోనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తేది 06-11-2024 న ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటలలోపు పై కోర్టు వారి ఎదుట హాజరై తమక్షేపణలు తెలుపుకునేది. లేనియెడల పిటిషన్‌ను మీపరోక్షంగా తీర్మానింప బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్,
అడ్వకేట్స్

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

ప్రజాశక్తి- రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోని ఆల్ ఫోర్స్ స్కూలు, రెండు చర్చిల మధ్య డొంక, వెంకటేశ్వర స్వామి మాన్యంలో సీసీ రోడ్లకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు. టిడిపి మండల అధ్యక్షులు సిహెచ్.అబ్బిరెడ్డి, నాయకులు సుమంత్‌రెడ్డి, ఎన్.పెదబాబు, సిహెచ్ కృష్ణారెడ్డి, టి.జోజిరెడ్డి, ఎంపిడిఒ సరోజినీదేవి, ఏఈలు వెంకటేశ్వరరావు, వెంకటేష్, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



12 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఎగువ నుండి వరద ప్రవాహం వస్తున్న నేపథ్యంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు 12 గేట్లు ద్వారా నీటి విడుదల కొనసాగుతోంది. నాగార్జునసాగర్ జలాశయం ప్రస్తుత నీటిమట్టం 590 అడుగులు, 312.0450 టీఎంసీల పూర్తిస్థాయి వద్ద ఉంది. కుడికాల్వ ద్వారా 4940 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 6173 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 29,638 క్యూసెక్కులు, క్రస్టు గేట్ల ద్వారా 97,200 క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, వరద కాల్వ ద్వారా 400 క్యూసెక్కులు, మొత్తం 1,40,151 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.



గ్రామసభల్లో భూ సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - దాచేపల్లి

మండలంలోని ముత్యాలంపాడులో శనివారం నిర్వహించిన రెవెన్యూ గ్రామసభకు గురజాల ఆర్‌డిఒ వి.మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధికారులు సాయంత్రం 5 గంటల వరకూ అందుబాటులో ఉంటారని, భూ సమస్యలేమైనా ఉంటే పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కుటుంబరావు, డిటి రాజా, వీఆర్వో కాశయ్య, నాయకులు సైదారెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని హుస్సేన్ నగరంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. తహశీల్దార్ ఎం.దానియేలు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రీసర్వేలో తప్పులు తడకలపై 20 దరఖాస్తులు వచ్చాయి. డిప్యూటీ తహశీల్దార్ పి.నిర్మలకృష్ణ, విఆర్ఒ హుస్సేన్, నాయకులు ఎన్.మల్లికార్జునరావు పాల్గొన్నారు.



డ్రెయినేజీల నిర్వహణ అధ్వానంపై జనం ఆగ్రహం

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పురపాలక సంఘ పరిధిలో ఉన్న మురుగు కాలువలలో పూడికతీతపై మున్సిపాల్టీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేక కొద్దిపాటి వర్షానికే మురుగు నీరు రహదారులపైకి చేరడంతోపాటు పల్లపు ప్రాంతాల్లో నిలిచి పలువురు రోగాల బారిన పడుతున్నారు. పరహదారులపైకి వచ్చే మురుగును స్థానిక మహిళలే శుభ్రం చేసుకోవాల్సి వస్తోంది. గత రెండు నెలల నుండి జ్వరపీడితులతో హస్పటల్స్ అన్ని కిటకిటలాడుతున్నాయి. మురుగు కాల్వల్లో పూడిక తీయకపోవటం వల్ల దోమలు పెరిగి ఈ పరిస్థితులు తలెత్తినట్లు అధికారుల దృష్టికి తీసుకేళుతున్నా అధికారులు తాత్సరం చేస్తున్నారు.


పలు వీధుల్లో నిలిచిన మురుగు నీరు

మొక్కుబడిగా చేస్తున్న పనుల వల్ల ఉపయోగం కనిపించటం లేదు. అవసరమైతే మూకుమ్మడిగా పారిశుధ్య కార్మికులను మురుగు కాలువల్లో పూడిక తీత పనులకు ఉపయోగించి సదరు పూడికతీత పనులను పూర్తి చేయాల్సి ఉంది. కీలకమైన ఫాగింగ్, లార్వా నిర్మూలన పనులు చేపట్టడం లేదు. డ్రెయినేజీలన్నీ చెత్తచెదారంతో నిండాయి.

మున్సిపాల్టీలో పారిశుధ పనులు చేపట్టేందుకు కాంట్రాక్ట్, పర్మినెంట్ సిబ్బంది అవసరమైన మేరకు అందుబాటులో ఉన్నారు. వీరికి ప్రజలు చెల్లించే పన్నుల నుండి ప్రతినెలా రూ.31 లక్షలను జీతాల రూపంలో చెల్లిస్తున్నారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆస్తి పన్నును 15 శాతం పెంచుతోంది. ఈ క్రమంలో పన్నులు చెల్లించే ప్రజలకు సౌకర్యం కల్పించే బాధ్యత మున్సిపల్ అధికారగణానికి లేదా అని ప్రజలు వీరి పనితీరును నిలదీస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పనితీరుకు విసుగుచెందిన మాచర్ల పట్టణ ప్రజలు కూటమి ప్రభుత్వానికి మాచర్ల టౌన్‌లో 12,500 మోజారిటీని కూడా అందించింది. అయినా మున్సిపల్ అధికారగణం తమకు ప్రతి రోజూ తాగునీరు సరఫరా చేయటం, తమ ఇళ్ళ ముందు మురుగు కాలవలను శుభ్రం చేయటం, లైటింగ్ ఏర్పాటు తదితర సౌకర్యాలు కల్పించే అంశంలో నిర్లక్ష్యంగా ఉండటం పట్ల ప్రజలు నిరసనగా ఉన్నారు. ఉన్నాతాధికారులు ఈ విషయంపై దృషి సారించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పథకాల అమలుపై క్షేత్రస్థాయి పరిశీలనకు బృందం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా


సమీక్షలో మాట్లాడుతున్న పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు

జిల్లాలో ఆదివారం నుండి 23వ వరకు జాతీయ స్థాయి మానిటరింగ్ కమిటి బృందం పర్యటన నేపథ్యంలో సంబంధిత అధికారులు అందుబాటులో ఉండాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై జాతీయ స్థాయి మానిటరింగి కమిటి ఫేజ్-1 పర్యటనపై జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో శనివారం సమీక్షించారు. ఉపాధి హామీ సోషల్ అసిస్టెన్స్, గృహ నిర్మాణం, స్వమిత్వ తదితర పథకాల క్షేత్రస్థాయి అమలు తీరును పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు ఇస్తారని చెప్పారు. పర్యటనలో పంచాయతి సెక్రటరీలకు, ఆయా సిబ్బందికి సెలవులు మంజూరు చేయవద్దని అధికారులకు సూచించారు. జాతీయ స్థాయి బృందం కారంపూడి, మాచర్ల, మాచవరం, క్రోసూరు మండలాల్లో పర్యటిస్తుందని, పర్యటనపై ఆయా మండల ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. పర్యటనకు డ్వామా పీడీ సిద్దలింగ మూర్తిని నోడల్ అధికారిగా నియమించామన్నారు. సమీక్షలో జాతీయ స్థాయి మానిటరింగ్ కమిటి బృందం లీడర్ లోహిత్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, డిఆర్‌డిఎ పీడీ బాలూ నాయక్, హౌసింగ్ పీడీ వేణుగోపాలరావు, జిల్లా పంచాయతి అధికారి భాస్కరరెడ్డి, జిల్లా సర్వే అధికారి మధు కీర్తి, డిఎల్‌డిఒ గబ్రు నాయాక్ పాల్గొన్నారు.



ప్రొఫెసర్ సాయిబాబాకు ఘన నివాళి

ప్రజాశక్తి - వెల్దుర్తి

మంచర్లలోని ఎంసిపిఐ కార్యాలయంలో శనివారం ఉదయం ప్రొఫెసర్ సాయిబాబాకు, ఎంసిపిఐ, సిటియు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. తొలుత సాయిబాబా చిత్రపటానికి పూలమాలలేశారు. ఎంసిపిఐ నాయకులు అబ్రహ్ లింకన్ మాట్లాడుతూ 90 శాతం వైకల్యంతో ఉన్న సాయిబాబాను ఈ రాజ్య పాలకులు బలితీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఆదివాసీల హక్కుల కోసం, పేదల అభ్యున్నతి కోసం, బడుగు వర్గాల జీవనం కోసం ఆయా వర్గాలతో మమేకమై పోరాటాలు చేశారని వివరించారు. బిఎస్‌పి నాయకులు జి.సైదులు, ఎంసిపిఐ, సిటియు నాయకులు ఎ.సంపూర్ణ, వి.శివ, ఎస్.సంతోషం, డి.కూమార్, ఎం.ఏసోబు పాల్గొన్నారు.

పేదరికం నిర్మూలనలో మహిళలే తొలిమెట్టు

ప్రజాశక్తి-చిలకలూరిపేట


స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

పేదరికం లేని ఆంధ్రప్రదేశ్‌ను సాధనలో మహిళలే తొలిమెట్టని, మార్పు సారధులు వారేనని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక ఎన్ఆర్‌టి సెంటర్లో మెప్మా బజార్‌లో మెప్మా సభ్యుల స్టాళ్లను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించి మాట్లాడారు. అల్పాహారం, కిరణా, డెయిరీ ఉత్పత్తులు, కూరగాయలు, వివిధ రకాల ఆహార పదార్థాలు, పచ్చళ్లు, దుస్తులు, రెడీమేడ్ ఆభరణాలు, చేతి వృత్తులకు సంబంధించిన పరికరాలు ఇక్కడ అమ్ముకోవచ్చన్నారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచుతామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీకి అనుగుణంగా మెప్మా బజార్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు ఒకే పేరు, ఒకే లోగోతో బ్రాండింగ్ తీసుకొచ్చి మార్కెటింగ్ చేసేలా చూడాలన్నదే ఈ బజార్ల లక్ష్యమని చెప్పారు.



జిల్లా స్థాయి చెస్ పోటీల్లో కిడ్స్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

పజాశక్తి- మాచర్ల రూరల్

ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యలో జరిగిన జిల్లాస్థాయి చెస్ పోటీల్లో పట్టణంలోని కిడ్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. గుంటూరులోని చౌత్రా సెంటర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహించిన అండర్-17 పోటీల్లో కిడ్స్ పాఠశాల విద్యార్థులు చంద్ర మహేష్, భార్గవ శ్రీనివాస్ నాయక్ గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరిని పాఠశాల హెచ్‌ఎం జొన్నలగడ్డ రామకృష్ణశాస్త్రి, ఏవో విజయ శేఖర్, పవన్ మాస్టార్, పిఈటిలు ఆనంద్, రామారావులు అభినందించారు.

గ్రహణ మొర్రి పిల్లలకు 22న ప్రత్యేక వైద్య శిబిరం



ప్రజాశక్తి- వెల్దుర్తి : చిన్నపిల్లల నోటిలో పుట్టుకతో వచ్చిన సమస్యలు (పెదవి చీలిక మరియు అంగిలి చీలిక) సమస్యల ఉన్నవారికి ఈనెల 22 తేదీన మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉదయభాను శనివారం తెలిపారు. పల్నాడు జిల్లా ఆర్‌బిఎస్‌కె టీమ్, దంత వైద్య నిపుణులు ఉచిత వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. మాచర్ల పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు అనుపులో చేప పిల్లల విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం అనుపు కృష్ణా జలాశయంలో సుమారు 12 లక్షల చేప పిల్లలను ఎమ్యెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదివారం విడుదల చేయనున్నారు. ఇందుకుగాను అధికారులు అనుపులో ఏర్పాట్లు సిద్ధం చేశారు.

గుంటూరులో సుందరయ్యనగర్ పేదలకు పట్టాలు ఇవ్వాలి

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుతో కలసి డిఆర్ఒ, కమిషనర్‌కు సిపిఎం వినతి పత్రాలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్సీ లక్ష్మణరావు, సిపియం నాయకులు డిఆర్ఒ పెద్ది రోజాను కోరారు. ఈమేరకు శనివారం కలెక్టరేట్‌లో డిఆర్ఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ 41వ వార్డు పరిధిలోని సుందరయ్య నగర్‌లో ఎలాంటి అభ్యంతరాలు లేని ప్రభుత్వ భూమిలో దాదాపు 350 కుటుంబాల పేదలు 2007వ సంవత్సరం నుండి ఇళ్ళు వేసుకుని నివాసం ఉంటున్నారన్నారు. అప్పటినుండి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని అధికారులు, ప్రజా ప్రతినిధులకు అనేకసార్లు వినతిపత్రాలు అందజేశారన్నారు. అలాగే గత ప్రభుత్వం ఎలాంటి కోర్టు కేసులు, సమస్యలు, అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాలో ఇళ్ళు వేసుకొని నివాస ఉంటున్న పేదలకు పట్టాలు ఇచ్చేందుకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోమన్న ప్రతిసారీ ఈ కాలనీవాసులు ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఉన్నారని, కానీ ఇప్పటికీ కూడా వారికి పట్టాలు మంజూరు కాలేదని అన్నారు. కావున పుచ్చలపల్లి సుందరయ్య నగర్ ప్రజలకు ఇప్పటికైనా ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. డిఆర్ఓను కలిసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాలరావు, జిల్లా కమిటీ సభ్యులు బి.లక్ష్మణరావు, నగర నాయకులు షేక్.ఖాశింషహీద్, ఆది నికల్సన్, షేక్ మస్తాన్‌వలి, బాడిశ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



డిఆర్ఒకు వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ, నాయకులు

రోడ్లు, కాల్వలు పూర్తి స్థాయిలో నిర్మించాలని కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని 41వ డివిజన్, సుందరయ్య నగర్‌లో సిమెంట్లు రోడ్లు, సైడు కాల్వలు పూర్తి స్థాయిలో నిర్మించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, కాలనీ కమిటీ సభ్యులు నగర కమిషనర్‌ను కోరారు. శనివారం కమిషనర్‌ను జిఎంసి ప్రధాన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందచేశారు. కాలనీలో మొత్తం 10లైన్లకుగాను 1-5 లైన్ల వరకూ పూర్తిగా, 3వ లైను సగం సిమెంట్ రోడ్ నిర్మించారన్నారు. మిగిలిన లైన్లు సిమెంట్ రోడ్లు, 10వ లైన్‌కు సైడు కాల్వ నిర్మించాలని కోరారు.రోడ్లు లేకపోవటం వల్ల వర్షపు నీరు నిలబడి దోమలు పెరుగుతున్నాయని, ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని చెప్పారు. కావున రోడ్లు, కాల్వలు పూర్తి స్థాయిలో నిర్మించాలని కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో కాలనీ కమిటీ సభ్యులు ఆది నికల్సన్, షేక్.ఖాసిం షహీద్, బి.లక్ష్మణరావు, షేక్.మస్తాన్‌వలి, బి.ముత్యాలరావు, బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ, నాయకులు



కార్యవర్గాన్ని అభినందిస్తున్న వైద్య బృందం

ఐఎంఎ నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్ష,కార్యదర్శులుగా డాక్టర్ పి అనిల్‌కుమార్, డాక్టర్ పి మధు ప్రభాకరరావు

ప్రజాశక్తి - తెనాలి

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) తెనాలి శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవమైంది. స్థానిక బోస్ రోడ్డు లోని ఐఎంఎ కార్యాలయంలో 2024-25 సంవత్సరానికి శనివారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ పి అనిల్ కుమార్, డాక్టర్ జి మధు ప్రభాకర రావు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ వి. పవని ప్రియాంక, సహాయ కార్యదర్శిగా డాక్టర్ చందు ఉదయభాస్కర్, కోశాధికారిగా డాక్టర్ కె శ్యామ్ ప్రసాద్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని వైద్య బృందం అభినందించింది. అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని కార్యవర్గం ప్రకటించింది.



సమావేశంలో మాట్లాడుతున్న నేతాజీ

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై 22న ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 22న యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గుంటూరు ఆపరేషన్ సర్కిల్ విద్యుత్ సూపర్నెంట్ ఇంజనీర్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పాతగుంటూరులోని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ సమావేశం జిల్లా అధ్యక్షుడు జి.పవన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా నేతాజి మాట్లాడుతూ అనేక సందర్భాలలో కార్మికుల సమస్యలను పదేపదే విన్నవించినా పట్టించుకోని నేపథ్యంలో ఆందోళనబాట పట్టారన్నారు. 10 నెలలకుపైగా ఈపీఎఫ్, ఈఎస్ఐ చెల్లించట్లేదన్నారు. జాతీయ, పండుగ సెలవు దినాలకు చెల్లించాల్సిన బకాయి వేతనాన్ని వెంటనే చెల్లించాలన్నారు. వీటితోపాటు కార్మికులతో వారికి సంబంధం లేని పనులు చేయించటం, తదితర సమస్యలపై జరిగే ధర్నాలో కార్మికులు అందరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, జిల్లా కోశాధికారి కె.రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.రవికుమార్, బత్తుల రవి, సహాయ కార్యదర్శులు నాగవంశీ, టి.వర్మ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నాయకులు సోలా ముత్యాలరావు కన్నుమూత

రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సహా పలువురు నివాళి

ప్రజాశక్తి-తాడేపల్లి



సోలా ముత్యాలరావు (ఫైల్)

సిపిఎం తాడేపల్లి పట్టణ కమిటీ సభ్యులు, పూర్వ డివైఎఫ్ఐ తాడేపల్లి మాజీ కార్యదర్శి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గొర్రెల మేకల పెంపకం దారుల జిల్లా అధ్యక్షులు తాడేపల్లి నాలుగో సెగ్మెంట్ మాజీ ఎంపీటీసీ సభ్యులు సోలా ముత్యాలరావు (56) శనివారం తెల్లవారు జామున తీవ్ర అనారోగ్యంతో కన్నుమూశారు. పట్టణ కమిటీ సభ్యులుగా ఉంటూ క్యాన్సర్‌తో పోరాడుతూ తనువు చాలించారు. మంగళగిరి డివిజన్లో కూడా ఆయన గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అభివద్ధికి కృషి చేశారు. ముత్యాలరావుకు భార్య గతంలోనే మృతి చెందారు. కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సిపిఎం తాడేపల్లి పట్టణ నాయకులు సోలా ముత్యాలరావు మతి వార్త తెలిసిన వెంటనే వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆయనకు నివాళులు అర్పించారు. మృతదేహంపై పూలమాలలు వేసి అరుణాంజలి ఘటించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం సూర్యారావు, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం చిష్టి, గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏమని అప్పారావు నాయకులు బైరగాని శ్రీనివాసరావు, పజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఏ అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు గాది సుబ్బారెడ్డి. సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు. కార్యదర్శివర్గ సభ్యులు సుబ్బారెడ్డి సిపిఎం రూరల్ కార్యదర్శి వెంకటరెడ్డి, సిపిఎం తాడేపల్లి పట్టణ నాయకులు దొంత రెడ్డి శ్రీనివాస్ కుమారి, కొట్టే కరుణాకర్ రావు సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ నాయకులు ఎం రవి. ఎం భాగ్యరాజ్. తాడేపల్లి రూరల్ నాయకులు కాట్రగడ్డ శివరామకృష్ణయ్య శివన్నారాయణ. కాజా వెంకటేశ్వరరావ మంగళగిరి టౌన్ రూరల్ నాయకులు జెవి రాఘవులు ఎస్ ఎస్ చంగయ్య ఎం ఫకీరయ్య. పి బాలకృష్ణ. కాంగ్రెస్ నాయకులు దర్శనపు సామెల్. గుండి మెడ జేమ్స్. తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు. ఏ మురళి. టి గోపి. దారా దాసు. టి భాస్కర్. టి సాంబశివరావు. బుర్ర మొక్కు శివరామిరెడ్డి. ఎల్ఐసి రామిరెడ్డి మతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ముందుగా సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు. రూరల్ పట్టణ కార్యదర్శులు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి. బూరుగు వెంకటేశ్వర్లు. వేముల దుర్గారావు. ముత్యాలరావు మతదేహంపై ఎర్రజెండాను కప్పి. పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముత్యాలరావు అంతిమయాత్ర శనివారం సాయంత్రం మూడు గంటలకు తాడేపల్లి నెహ్రూ బొమ్మ సెంటర్లోని ఆయన నివాసం నుండి స్మశాన వాటిక వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. పలువురు నాయకులు ముత్యాలరావు భౌతికకాయాన్ని మోశారు.



నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు వి శ్రీనివాసరావు, పాశం రామారావు తదితరులు



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గుంటూరు : పల్లె పండుగ, పంచాయితీ వారోత్స వాలలో భాగంగా శనివారం గుంటూరు రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు శంకుస్థాపన చేశారు. తొలుత తురకపాలెం, తర్వాత మల్లవరం, తోకవారిపాలెం, దాసుపాలెంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి శిలాఫలకాలను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో నిర్వహించిన సభలలో ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అన్ని రకాలుగా చర్యలు తీసుకునే ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎంపిడిఒ బండి శ్రీనివాస్ మాట్లాడుతూ నాలుగు గ్రామాల పరిధిలో సుమారు రూ.20 లక్షలకు సంబంధించిన పనులకు శంకు స్థాపన చేసి నట్లు చెప్పారు. కార్య క్రమాలలో ఇఒపి ఆర్‌డి శ్రీనివా సరావు, సర్పం చ్‌లు, సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.



తురకపాలెంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఎంపిడిఒ తదితరులు

ఎసిసి కార్మికుల సమస్యను మంత్రి లోకేష్ పరిష్కరించాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి - తాడేపల్లి

ఎ.సి.సి సిమెంట్ కార్మికుల సమస్యను మంత్రి నారా లోకేష్ పరిష్కారం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ అన్నారు. శనివారం సాయంత్రం తాడేపల్లి బ్రహ్మానందపురంలోని సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ 1993 వ సంవత్సరం ఎసిసి యాజమాన్యం సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ లాకౌట్ చేసిందని ఆయన అన్నారు. గత 40 సంవత్సరాలుగా సిమెంట్ కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలని కార్మికులు అనేక ఆందోళనలు, నిరసనలు చేసినప్పటికీ, సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం కానీ, ప్రభుత్వ అధికారులకు సమస్యను విన్నవించినా కానీ, ఇప్పటివరకు కార్మికులకు నష్టపరిహారం చెల్లించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు నష్టపరిహారాన్ని చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా సిమెంట్ ఫ్యాక్టరీ భూములు అన్యాక్రాంతం కాకుండా ఫ్యాక్టరీ కార్మికులకు న్యాయం జరిగేలా, హైకోర్టు ఆదేశానుసారం ఫ్యాక్టరీ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. రూ.14వంతల కోట్ల విలువగల 137 ఎకరాల భూమి ఇక్కడ ఉందని అన్నారు. కార్మికులు ఉపాధి కోల్పోయారని ఉద్యోగాలు కోల్పోయారని వారికి సహాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఏ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యల గురించి మంత్రి నారా లోకేష్ ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి కార్మికుల సమస్యలను వివరిస్తామని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ



అమరవీరుల దినోత్సవ ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పోలీసు అమరవీరుల దినోత్సవ ఏర్పాట్లను గుంటూరు పోలీసు పేరేడ్‌గ్రౌండ్స్‌లో శనివారం పోలీసు అధికారులు పరిశీ లించారు. పోలీస్ అమరవీరుల స్మారకోత్సవాల సందర్భంగా ప్రాక్టీస్ స్మృతి కవాతు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జిల్లా కోర్టు సర్కిల్ దగ్గర అమరవీరుల స్మారకోత్సవాల సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. ఎఆర్ అదనపు ఎస్‌పి హనుమంతు, ఎఆర్ డి ఎస్ పి శాంత కుమార్, ఆర్ఐ శివ రామకృష్ణ ఆర్ యస్ ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.



ఇన్నర్ వీల్‌క్లబ్ వితరణ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

విద్యతోనే ప్రగతిసాధ్యమని, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట చేయూతనిస్తుందని క్లబ్ అధ్యక్షులు జి.సరోజిని అన్నారు. మండలంలోని పోతవరం కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో చదివిన బి.భవాని నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీట్ సాధించిన సందర్భంగా రొటేరియన్ కారుమంచి శివరావు సమకూర్చిన రూ.11 వేలను శనివారం అందించారు. దీంతోపాటు పాఠశాల ఫ్లోరింగ్ మరమ్మతులకు రూ.5 వేలును ప్రిన్సిపాల్‌కు ఇచ్చారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ఎన్.జయలక్ష్మి, ఇందిర, డి.బుచ్చిబాబు పాల్గొన్నారు.



ఆర్డీవోను కలిసిన ఎన్జీవో నేతలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జి.రమణకాంతరెడ్డిని ఎపి ఎన్జీవో నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో అధ్యక్షులు పి.మణిరావు, కార్యదర్శి ఎస్.అంబేద్కర్, కోశాధికారి కోటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శులు డి.శ్రీనివాసరావు, ఎస్.శ్రీనివాసరావు, ఇబ్రహీం, వెస్లీ, అంకమ్మరావు ఉన్నారు.

మాచర్ల-సాగర్ రహదారికి నిధులపై హర్షం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి కృషితో మాచర్ల-సాగర్ రహదారిని డబుల్ లైన్‌గా మారుస్తూ రూ.31 కోట్లు కేటాయించడం హర్షణీయమని టిడిపి మాచర్ల మండల అధ్యక్షులు ఎన్.వీరాస్వామి యాదవ్ అన్నారు. విజయపురిసౌత్‌లో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైసిపి హయాంలో మాచర్లలో ఆరాచకాలే హద్దుగా చెలరేగారని, బ్రహ్మారెడ్డి ఎమ్మెల్యే అయ్యాక అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు సాంబశివరావు, విపి సౌత్ టిడిపి అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, మత్యకారుల సంఘం అధ్యక్షులు ఎం.అప్పలరాజు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు పరిశీలన

ప్రజాశక్తి - వినుకొండ : పట్టణంలోని మార్కాపురం రోడ్ పసుపులేరు బ్రిడ్జి వద్దున్న డంపింగ్ సైట్‌లో వ్యర్థాల నిర్వహణ తీరును మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ శనివారం పరిశీలించారు. నిర్వహణ పేలవంగా ఉందని, ఇక్కడి పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని అసహనం వ్యక్తం చేశారు. చెత్తను రెండువారాలకోసారి జేసీబీ సాయంతో గుట్టలుగా వేయాలన్నారు.



వయోజనులకు అక్షరాస్యత కోసం 'ఉల్లాస్' కార్యక్రమం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకాన్ని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలని అధికారులను పల్నాడు జిల్లా డిఆర్ఒ కె.వినాయకం ఆదేశించారు. ఉల్లాస్ కార్యక్రమంపై జిల్లాస్థాయి కమిటీ కన్వర్జెన్స్ సమావేశం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లోని డిఆర్ఒ ఛాంబర్‌లో శనివారం జరిగింది. డిఆర్ఒ మాట్లాడుతూ ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ అవగాహన, కుటుంబ సంక్షేమంతో పాటు తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటం ఉల్లాస్ పథకం లక్ష్యాలన్నారు. వృత్తి నైపుణ్య అభివృద్ధి, ప్రాథమిక విద్య, సమానత్వాన్ని అందించటంతో పాటు సంపూర్ణ వయోజన విద్య కోర్సుల ద్వారా నిరంతర విద్యను ప్రోత్సహించడం ఉల్లాస్ పథకం లక్ష్యాలని వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్



సమీక్షిస్తున్న జిల్లా రెవిన్యూ అధికారి కె.వినాయకం

ప్రకారం ఎంపీడీవో అధ్యక్షతన సంబంధిత మండల శాఖల అధికారులతో రెండ్రోజుల్లో మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. గ్రామాల్లో నిరక్షరాస్యులను గుర్తించి ఉల్లాస్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. నిరక్షరాస్యులకు బోధించేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద టీచర్లను గుర్తించాలని, వచ్చేనెల 5వ తేదీ నుంచి తరగతులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. తరగతుల నిర్వహణకు పాఠశాలల్లో, ప్రభుత్వ, కమ్యూనిటీ కార్యాలయాల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో అనుకూలమైన ప్రాంతాలను, డిజిటల్ కంటెంట్‌తో బోధించేందుకు కంప్యూటర్ టీవీలున్న గదులను గుర్తించాలన్నారు. నిరక్షరాస్యులకు వచ్చే నెల 2 నుండి వచ్చే ఏడాది మార్చి 15వ వరకు ప్రతిరోజు 2 గంటలపాటు మొత్తం 200 గంటల బోధన నిర్వహించాలన్నారు. మూడేళ్ల పాటు జరిగే కార్యక్రమంలో ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, సామాజిక కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం డిఆర్డీఏ, ఐసిడిఎస్, విద్యాశాఖ, పంచాయత్ రాజ్, సమాచార పౌరసంబంధాల శాఖల సమన్వయంతో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ జగన్ మోహన్‌రావు, జిల్లా వయోజన నోడల్ అధికారి డి.కృష్ణ, ఎపిఒలు మధుసూదన్, మల్లిఖార్జున, సూపర్‌వైజర్లు రవి గోవర్ధన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆత్మహత్యాయత్నంపై విచారణ

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ కమలాకర్ ఆత్మహత్యాయత్నం, నరసరావుపేట డిసిహెచ్ఎస్, స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్యశ్రీ డీఈవో, ఫార్మసిస్ట్‌లపై ఆరోపణల నేపథ్యంలో విచారణ అధికారి హోదాలో గుంటూరు డిసిహెచ్ఎస్ డాక్టర్ మయాన మజీదా బేగం శనివారం ఆసుపత్రిని సందర్శించారు. రిజిస్టర్లను పరిశీలించి వైద్యులు, వైద్య సిబ్బంది ఒక్కొక్కరిని పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే సమయంలో ఆరోగ్యశ్రీ డీఈవో రిజిస్టర్లో పేరు, సంతకం లేకుండా ఉద్యోగ బాధ్యతలు ఎలా చేస్తున్నారని, జీతభత్యాలు ఎలా తీసుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి అదే ఆసుపత్రిలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను నమోదు చేసుకున్నారు. బాధితుడు కమలాకర్‌తో పాటు అక్కడ పనిచేస్తున్న 37 మంది వైద్య సిబ్బంది నుండి లిఖితపూర్వకంగా వివరాలు తీసుకున్నారు.


ఆరోగ్యశ్రీ డీఈఓను విచారిస్తున్న డాక్టర్ మయాన మజీదా బేగం

అనంతరం ఆసుపత్రిలోని గైనకాలజిస్ట్ గది, రక్త పరీక్ష, ఎక్సరే ప్లాంట్ గదులను పరిశీలించారు. రోగుల వార్డులను సందర్శించి ఒక్కరు లేక వార్డు పూర్తిగా ఖాళీగా ఉండటంతో అసహనం వ్యక్తం చేస్తూ 38 మంది వైద్య సిబ్బందికి మెమోలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.



వ్యాపారులకు అండగా కూటమి ప్రభుత్వం

డాల్ మిల్లర్స్ కార్యవర్గ ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మాచర్ల

వ్యాపార వర్గాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. స్థానిక డాల్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్‌లో మాచర్ల-దుర్గి డాల్ మిల్లర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం చిన్న, మధ్యతరహ పరిశ్రమలను ప్రోత్సహిస్తుందని, త్వరితగతిన అనుమతులిస్తూ నూతన పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావారణాన్ని కల్పిస్తుందని చెప్పారు. మిల్లర్స్ వల్ల ఎంతో మందికి ఉపాధి కూడా లభిస్తుందన్నారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో మిల్లర్స్ నాణ్యమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందించాలన్నారు. నూతన అధ్యక్షులు గుడిపాటి శేషగిరిరావు, ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాసరావు, కార్యదర్శి చుండూరు పూర్ణచంద్రరావు, సహాయ కార్యదర్శిగా స్వామి శ్రీనివాసరావు ప్రమాణం చేసిన అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ పి.నరసింహారావు, మాజీ చైర్మన్ కె.వెంకటేశ్వర్లు, నాయకులు కె.సైదయ్య, వై.కేశవరెడ్డి పాల్గొన్నారు.

ఓట్లు దండుకుని బీసీలకు మోడీ మొండి చేయి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు

ప్రజాశక్తి-ఈపూరు

కేంద్ర ప్రభుత్వం బిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి దేశంలోని బీసీల అభివద్ధికి సహకారం అందించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరుకు శనివారం వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తాను బీసీనని చెబుతూ ఎన్నికల సమయంలో బలహీన వర్గాల ఓట్లు దండుకొని అనంతరం అవర్గాలకు మొండిచేయి చూపారన్నారు. ఓబీసీలకు ఆదరణ లేని మంత్రి పదవులు ఇస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో బీసీ వర్గీకరణలో ఉన్న క్రిమిలేయర్ విధానాన్ని తొలగించాలన్నారు. ఏడాది క్రితం జస్టిస్ రోహిణి కమిషన్ బీసీ కులాలపై అధ్యయనం చేసిన నివేదికను కేంద్రం బహిర్గతం చేయలేదన్నారు. రాష్ట్రంలో మాదిరి కేంద్రంలో కూడా బీసీల ఏబిసిడి కుల వర్గీకరణ జరగాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కేటాయించాలన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో బీసీలకు కేటాయించిన 27 శాతం రిజర్వేషన్ల సరిగా అమలు కావడం లేదని, ఎన్డీఏ కూటమి బీసీల ఆత్మరక్షణకు భరోసా కల్పించేలా బీసీ రక్షణ చట్టం ఉండాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బి.శ్రీను, షేక్ సిద్దయ్య, పి.నాగమల్లేశ్వరరావు, ఎం.సాంబశివరావు, పి.కొండలు, సైదులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం చట్టాలను పారదర్శకంగా అమలు చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. మండల కేంద్రం రొంపిచర్లలో శనివారం ఆయన పర్యటించారు. ఎస్సీ, ఎస్టీలకు ఎట్రాసిటీ


రొంపిచర్లలో సత్కరిస్తున్న నాయకులు

చట్టం లాగా బీసీకూ రక్షణ చట్టం తేవాలన్నారు. బీసీల్లో ఎక్కువగా చేతి వృత్తులకు సంబంధించిన కులాలు ఉన్నాయని, వారి వృత్తులకు రక్షణ అవసరమని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు బిసి రక్షణ చట్టం అమలు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బి.శ్రీను, ఎస్.తిమ్మరాజు, ఎం.శ్రీనివాసరావు, వి.సుబ్బరాజు పాల్గొన్నారు.

బిర్యానీ హోటళ్లలో తనిఖీలు చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని బిర్యానీ హోటళ్లలో ఆహార భద్రత అధికారులు తనిఖీలు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి వైదెన వెంకట్ కోరారు. నరసరావుపేటలోని సిపిఐ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కల్తీలకు అడ్డాగా పేరున్న నరసరావుపేటలో వీధి వీధిలో బిర్యాని హోటళ్ల వెలిశాయన్నారు. కల్తీ నూనెలతో ఫ్రిజ్‌లో నిల్వ చేసిన మాంసంతో వంటలు వండుతుంటే ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కనీసం తనిఖీ చేయని పరిస్థితి నెలకొందన్నారు. గతంలో అధికార పార్టీ ఎమ్మెల్యే స్వయంగా చెప్పినా తనిఖీలు చేసిన పరిస్థితి లేదన్నారు. ప్రజలు బిరియాని తిని అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా స్పందించాలని కోరారు.



పాఠశాల, అంగన్వాడీల్లో డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రమైన రొంపిచర్లలోని మండల విద్యా వనరుల కేంద్రం, బీసీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా విద్యా శాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు శనివారం తనిఖీ చేశారు. రికార్డులు, మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు. డ్రాపౌట్స్ తగ్గించి, హాజరు శాతాన్ని పెంచాలన్నారు. సమయ పాలన పాటించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని చెప్పారు. విద్యార్థులు, సిబ్బంది హాజరు పట్టీలను పరిశీలించారు. ఎంఇఒ డి.బ్రహ్మేశ్వరరావు, ఉపాధ్యాయులు ఆర్.వకుళాదేవి, అంగన్వాడీ టీచర్ నాగమల్లేశ్వరి, ఎంఆర్‌సి పి.రామకృష్ణ పాల్గొన్నారు.

మెప్మా సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలి

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నసీర్

మెప్మా రీసోర్స్ పర్సన్లు ఏవిధమైన ప్రలోభాలకు లోను కాకుండా అర్హులైన స్వయం సహాయక సం ఘాల సభ్యులకు బ్యాం కుల నుండి రుణాలు అందేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ స్పష్టం చేశారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ఆర్.పి.లు, సిఎంఎంలు, సిఓలతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంఎల్‌ఏ తొలుత నియోజకవర్గ పరిధిలో ఎంత మంది స్వయంసహాయక గ్రూప్‌లు, సభ్యులు, ఇప్పటి వరకు అందిన రుణాలు, రీపేమెంట్, అందించిన బ్యాంక్‌లు, మెప్మా సిబ్బంది తదితర వివరాలు అడిగి తెలుసుకొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక గ్రూప్ సభ్యుల ఉన్నతిపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. సభ్యులకు అందాల్సిన రుణాలను బ్యాంకర్ల ద్వారా ఇప్పించడంలో ఆర్‌పిలు కీలకంగా ఉన్నారన్నారు. ఆర్‌పిలు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా రుణాలు మంజూరు చేయించాలన్నారు. ఎక్కడ అవినీతి జరిగినా సహించబోమని హెచ్చరించారు. సమా వేశంలో మెప్మా పిడి (ఎఫ్‌ఏసి) విజయలక్ష్మి, జిఎంసి డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, ఎల్.డి.ఎం. రత్నమహిపాల్ రెడ్డి, ఉపా సెల్ పిఓ బాలాజీ బాష పాల్గొన్నారు.

కళలు, సంస్కృతిపై పెరుగుతున్న మక్కువ : ఐజి త్రిపాఠి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



కొండపల్లి బొమ్మల ప్రదర్శన శాలను ప్రారంభిస్తున్న ఐజి త్రిపాఠి

భారతీయ కళలు, సంస్కృతిపై ప్రపంచం అంతా మక్కువ పెరుగు తుందని గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. ప్రీ లోకమంతన్ -2024 కార్యక్రమం లో భాగంగా అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసి కళాశాలలో శనివారం నిర్వహించిన భారతీయ కళలు, సంస్కృతి, అధ్యయ నంపై జరిగిన సదస్సును ఆయన ప్రారంభించారు. దేశంలో కేవలం మేధావులే కాదు... చిత్రకారులు, శిల్పులు, చేతివృత్తుల వారు కూడా జాతీయ అంశాలపై దృష్టి సారించా లన్నారు. సదస్సులో భారతీయ ప్రాచీన కళ అయినా తోలుబొమ్మలాటను ప్రదర్శించారు. అతిథులకు అతి ప్రాచీనమైన కొండపల్లి బొమ్మలను బహూకరించారు. బాలికలు నృత్య ప్రదర్శనలు చేశారు. ప్రాచీన కళ అయినటువంటి చెక్కభజనను ఘనంగా ప్రదర్శించారు ప్రముఖ విశ్లేషకులు మామిడి గిరిధర్, ప్రముఖ కవి, రచయిత డాక్టర్ భాస్కర యోగి, రిటైర్డు హైకోర్టు జడ్జ్ బులుసు శివ శంకర్ రావు, హిందూ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ ఎమ్ వి నాగభూషణం, హిందూ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చైర్మన్ జూపూడి రంగరాజు పాల్గొన్నారు.



పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కెఎల్ యు విద్యార్థులు

పోషకాహారం, ఆరోగ్యంపై జెడ్‌పి హైస్కూల్లో కెఎల్‌యు విద్యార్థుల అవగాహన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఆరోగ్యకరమైన అలవాట్లు, పోషకాహారం తీసుకోవటం వలన ఆరోగ్యకరమైన జీవితంతోపాటు జీవన ప్రమాణాలు పెంచుకోవచ్చునని కెఎల్ యూనివర్శిటీ విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్‌ఎస్.ప్రసాద్ సూచించారు. వర్శిటీలోని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ డేటా సైన్స్ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జంక్ ఫుడ్ తినటం వలన కలిగే అనర్థాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రస్తుత కాలంలో మానవుని జీవనశైలి పూర్తిగా మారిపోయిందని, ముఖ్యంగా మొబైల్ వచ్చిన తరువాత సోషల్ మీడియాలో పడి సమయమే తెలియకుండా పోయిందని, ఆహారపు అలవాట్లు కట్టు తప్పాయని, కంటి నిండా నిద్ర కూడా కరువైందన్నారు. చదువులు, పరీక్షలు, ఉద్యోగాల వలనే ఒత్తిడికి గురవుతున్నారని, దీంతో చిన్న వయస్సులోనే మధుమేహం, రక్తపోటు, ఊబకాయం వంటి సమస్యలు చుట్టు ముడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఇ. అరుణ శ్రీ, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, కే ఎల్ యు ప్రోగ్రాం కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

సిసి రోడ్లకు మంత్రి మనోహర్ శంకుస్థాపన

ప్రజాశక్తి - కొల్లిపర

కొల్లిపర మండలాన్ని రాబోయే రోజుల్లో అగ్రికల్చర్ హబ్‌గా ఏర్పాటుకు కృషి చేస్తానని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. పల్లె పండుగలో భాగంగా శనివారం మండలంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలోచనలతో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13362 గ్రామపంచాయతీలో రూ 45 00 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు గ్రామాల్లో రోడ్లు డ్రైన్లు రక్షిత మంచినీటి పథకం వంటి పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు మండల గ్రామాల్లోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీటి పథకం కుళాయి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మండలంలోని హనుమాన్ పాలెం గ్రామంలో రూ.5 లక్షల, తూములూరు గ్రామంలో రూ.15 లక్షలతో అత్తోట గ్రామంలో రూ. 15 లక్షల తో సిరిపురం, అన్నవరం గ్రామంల్లో రూ.5 లక్షల చొప్పున నిర్మించనున్న సిసి రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు.

నేడు అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - చేబ్రోలు



మండలంలోని పాత రెడ్డిపాలెంలో నేడు భారత రాజ్యాంగ నిర్మత డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ మరియు స్వాతంత్ర సమర యోధులు, భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ చేయడం జరుగుతుందని ఎంఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్ర పోగు సురేష్ మాదిగ తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎం ఆర్ పి ఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ , స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ హాజరవుతారని చెప్పారు. ఎం ఆర్ పి ఎస్ మరియు ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు ప్రజలు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.



దుగ్గిరాలలో డొంక రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి - దుగ్గిరాల

రైతులు సుఖంగా ఉంటేనే సమాజం బాగుంటుందని పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం దుగ్గిరాల గ్రామంలో నాలుగు డొంకరోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. సర్పంచ్ బాణావత్ ఖుషి బాయ్ మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు కలలు కన్నా గ్రామ స్వరాజ్య నిర్మాణానికి ప్రభుత్వం అభివృద్ధితో నాంది పలుకుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత మాట్లాడుతూ గత వారం రోజుల నుండి పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన రైతు సోదరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కుండపోతగా వర్షం కురుస్తున్నప్పటికీ శనివారం అశేషంగా రైతులు హాజరయ్యారు. ఈ మని చింతలపూడి గ్రామాలలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు గ్రామాల్లో రూ.90 లక్షలతో ఏడు డొంక రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జమీన్ మండల ఉపాధ్యక్షులు పసుపులేటి సాయి చైతన్య మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు గద్దె శ్రీనివాస్ వి నరసింహారావు జున్ను ఖాన్ దేవరపల్లి చంటి రవి యాదవ్ జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు కార్యదర్శి వివేకానంద, బాణావత్ వెంకటేశ్వర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాకాని శివాలయంలో కానుకలు లెక్కింపు

ప్రజాశక్తి - తెనాలి

పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానములో శనివారము కానుకల హుండీల లెక్కింపు నిర్వహించారు. పాత గుంటూరు అగస్తేశ్వర స్వామి వారి ఆలయం పర్యవేక్షణాధికారిణి ఎన్.యల్.టి. సౌమ్య పర్యవేక్షణలో ఆలయ కానుకల హుండీలను ఆలయ కళ్యాణ మండప ములో లెక్కించినట్లు ఆలయ ఉపకమిషనర్ గోగినేని లీలాకుమార్ తెలిపారు. దేవస్థానమునకు గడిచిన 90 రోజులకు కానుకల హుండీల ద్వారా రూ.40,49,823, అన్నప్రసాద హుండీ ద్వారా రూ.54,658, బంగారం 0.24.700 మి.గ్రా, వెండి 432 గ్రాములు, వివిధ దేశాల కరెన్సీ వచ్చినట్లు చెప్పారు. లెక్కింపు ప్రక్రియలో కార్యాల య సిబ్బంది, సి.జి.జి. బ్యాంకు, పెదకాకాని శాఖకార్యని ర్వహణాధికారి బి.సువర్ణరాజు, బ్యాంకు సిబ్బంది, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు. పెదకాకాని పోలీసులు లెక్కింపు సందర్భంగా బందోబస్తు పర్యవేక్షించారు.

ఎలుకల సామూహిక నివారణ

ప్రజాశక్తి - తెనాలి

ఈనెల 22న సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి జి ప్రేమ్ సాగర్ శనివారం తెలిపారు. రైతు సేవ కేంద్రాల లో ఉదయం 9 గంటల నుంచి బ్రోమో వయోలిన్ మందు ను ఎర పదార్థముతో కలిపి రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. మండల గ్రామాలలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి లీలావతి

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావతి

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు పాఠశాలల్లో అమలు జరుగుతున్న మధ్యాహ్నభోజన పథకాన్ని శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.లీలావతి పరిశీలించారు. నగరంపాలెంలోని స్టాల్ గరల్స్ హైస్కూల్, ఉర్దూ హైస్కూల్, ఏటి అగ్రహారంలోని ఎస్‌కెబిఎం ప్రైమరీ స్కూల్, హైస్కూల్, కెవిపి కాలనీలోని కొల్లి శారదా రౌండ్‌టేబుల్ మున్సిపల్ హైస్కూల్‌ను, ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి, అక్కడ అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి వారికి భోజనం తగిన మోతాదులో అందుతుందా లేదా, ఆహార నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యతను, ఆహార పరిశుభ్రతను, తాగునీటి నాణ్యతను పాఠశాల ఆవరణ పరిశుభ్రతను పరిశీలించారు. పిల్లలకు ఏమైనా సదుపాయాల లోపాలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దష్టికి తీసుకురావొచ్చని వారికి వివరించారు. కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు నివాళి

ప్రజాశక్తి - తుళ్లూరు

తుళ్లూరు పంచాయతీలో మంచినీళ్ళ ఆపరేటర్లుగా పనిచేస్తూ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బత్తుల అయ్యప్ప, కంతేటి ఏసుల అంత్యక్రియలు ఆదివారం తుళ్లూరులో జరిగాయి. అంత్యక్రియలలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం రవి, సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు, సిఐటియు నాయకులు పేరం బాబురావు, జొన్నకూటి నవీన్ ప్రకాష్, పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు కుంభ గోపిరాజు, ఎల్ సుఖవేణి, వి బుజ్జి ,ఎన్ వీర లంకమ్మ,రజిని, శివ, మేరీ, శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.



అంత్యక్రియల్లో పాల్గొన్న మంద కృష్ణ మాదిగ, తదితరులు

విద్యాసంస్థల అధినేత మధుభాషిణి కన్నుమూత

ప్రజాశక్తి - తెనాలి

గ్రామీణ ప్రాంతంలో పేదల విద్యాభివద్ధికి ఎంతో కషి చేసిన కరుణానిలయం విద్యాసంస్థల అధినేత మేడూరి మదుభాషిణి(93) మృతి బాధాకరమని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. రూరల్ గ్రామం కొలకలూరు కరుణా నిలయం విద్యాసంస్థల కరస్పాండెంట్ మేడూరి మదుభాషిణి శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆమెకు కుమార్తె పి మంజుల, కుమారుడు పిండి కరుణాకర్ ఉన్నారు. ఆమె భూస్థాపన కార్యక్రమం కొలకలూరు కరుణాలయం విద్యాసంస్థల ఆవరణలో శనివారం నిర్వహించారు. ఆమె భౌతికకాయానికి ఎమ్మెల్యే ఆనందబాబు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పొన్నెకంటి దయాచారి, హైకోర్టు అడ్వకేట్ సిహెచ్ శోభారాణి నివాళులర్పించారు. మదుభాషిణి శవపేటికను భూస్థాపన వరకు మంద కృష్ణ మాదిగ మోసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయినిగా ఎంతో బాధ్యతగా సుదీర్ఘకాలం పనిచేసిన మదుభాషిణి పలువురి జీవితాలలో వెలుగు నింపారన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలి పారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పొన్నకంటి మంజుల, ఎ.షబాబ్, డాక్టర్ ప్రభావతి, పిబి కరుణాకర్, ప్రత్యూష్, సుదీప్, సమతాచారి, డాక్టర్ పి జె రత్నాకర్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు జె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికలకు ఎట్టకేలకు షెడ్యూల్ ఖరారు

ప్రజాశక్తి - తెనాలి

సాగునీటి సంఘాల ఎన్నికలకు ఎట్టకేలకు షెడ్యూల్ ఖరారైంది. వాస్తవానికి ఈనెల 16న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనున్నట్లు ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే అనివార్య కారణాలతో షెడ్యూల్ వాయిదా పడింది. ఈ నేపథ్యంలో ఎన్నికల రీ షెడ్యూల్ విడుదలైనట్లు ఇరిగేషన్ ఈఈ పి వెంకటరత్నం తెలిపారు. మొత్తం 45 రోజుల పాటు జరిగే ఎన్నికల ప్రక్రియలో ఈ నెల 21న నీటిపారుదల శాఖ నుంచి సంబంధిత అధికారుల కేటాయింపు, రెవెన్యూ శాఖ నుంచి ఓటర్ లిస్ట్ తయారీకి అధికారుల కేటాయింపు, ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారుల నియామకంతో ప్రారంభమవుతుందని చెప్పారు. ఎన్నికల కార్యాచరణలో భాగంగా ఎన్నికలు నిర్వహించాల్సిన సాగునీటి సంఘాల జాబితా, ఓటర్ల జాబితా తయారీ, దానిపై అభ్యంతరాల స్వీకరణ, తుది జాబితా నవంబర్ 13న ప్రకటిస్తారని తెలిపారు. వచ్చే నెల 20న జిల్లా ఎన్నికల అధికారి సారథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, నవంబర్ 21నుంచి 23 వరకు సభ్యులు, అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికకు సాగు నీటి సంఘాల సర్వసభ్య సమావేశాలు, 24 నుంచి 26 వరకు సాగునీటి సంఘ అధ్యక్షులకు నోటీసుల జారీ, మొత్తంగా 29తో ఎన్నికల ప్రక్రియ ముగిస్తుందని తెలిపారు.

నేడు ఎంబివికెలో వర్తమానంలో లెనిన్ ప్రాధాన్యత పై సభ

హాజరుకానున్న ప్రబీర్ పుర్కాయస్థ

ప్రజాశక్తి - విజయవాడ : కామ్రేడ్ వి.ఐ.లెనిన్ శత వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యాన ఆదివారం ఉదయం 10 గంటలకు 'వర్తమానంలో లెనిన్ ప్రాధాన్యత' అన్న అంశంపై సభ జరుగుతుంది. విజయవాడ రాఘవయ్యపార్క్ సమీపంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లో జరిగే ఈ సభలో ఉపన్యాసకులుగా న్యూస్ క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొంటారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరిపై ప్రజాశక్తి బుక్‌హౌస్ ప్రచురించిన 'ప్రియతమ నేతకు అక్షర నివాళి' పుస్తకావిష్కరణ ఉంటుంది.

ఏపీ లా సెట్ స్పెషల్ కేటగిరీల అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆంధ్రప్రదేశ్లోని న్యాయ శాస్త్ర కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ లా సెట్ 2024 సంబంధించి ప్రవేశాలలో భాగంగా స్పెషల్ కేటగిరి అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన శనివారం ఆన్లైన్ హెల్ప్ లైన్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. బ్రహ్మాజీ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కు ఎన్‌సిసి అభ్యర్థులు 126, సిఎపి అభ్యర్థులు 12 మంది, పీహెచ్ అభ్యర్థులు 37 మంది, స్పోర్ట్స్ అభ్యర్థులు 40 మంది హాజరయ్యారని తెలిపారు. సర్టిఫికెట్ల పరిశీలన ఏపీ లా సెట్ 2024 అడ్మిషన్స్ కన్వీనర్ ప్రొఫెసర్ బి. సత్యనారాయణ పర్యవేక్షించారు.



మాట్లాడుతున్న జేసీ

బాణసంచా విక్రయాల్లో నిబంధనలు పాటించాలి : జేసీ

ప్రజాశక్తి-గుంటూరు : దీపావళి సందర్భంగా బాణసంచా ప్రమాదాలు లేకుండా సురక్షితంగా, ఆనందంగా ప్రజలు పండగ జరుపుకునేందుకు అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ, తెనాలి సబ్‌కలెక్టర్ సంజనాసింహ, అసిస్టెంట్ కలెక్టర్ పోవర్ స్వప్నిల్ జగన్నాథ్, డిఆర్‌ఓ శ్రీనివాసరావుతో కలసి దీపావళి బాణసంచా షాపుల అనుమతులు, విక్రయాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రెవెన్యూ, అగ్నిమాపక, పోలీసు కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హోల్‌సేల్ దుకాణాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలో బాణసంచా హోల్‌సేల్ దుకాణాలలో, సరుకు నిల్వచేసే గోడౌన్లలో నిబంధనల ప్రకారం చేపట్టాల్సిన రక్షణ చర్యలను రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్ అధికారులు తనిఖీలు నిర్వహించి వ్యాపారులకు అవసరమైన సూచనలు అందించాలన్నారు. దీపావళి బాణ సంచా తాత్కాలిక దుకాణాల ఏర్పాటుకు నివాస ప్రాంతాలకు దూరంగా ఉండే ఖాళీ స్థలాలను గుర్తించాలన్నారు. గ్రామాల్లో అనధికార బాణసంచా నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, తాత్కాలిక బాణసంచా దుకాణాల కోసం ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారికి ఈనెల 26వ తేదిలోపు దరఖాస్తు చేసుకుంటే పండుగకు నాలుగు రోజుల ముందే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. బాణాసంచా విక్రయాలకు ఏర్పాటు చేసే షాపులను లాటరీ పద్ధతిలో సక్రమంగా కేటాయించాలన్నారు. సమావేశంలో డిఎస్పీ ట్రాఫిక్ రమేష్, ఆర్ అండ్‌బి డిప్యూటీ ఈఈ డి.చిన్నయ్య, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కెఎల్‌యు విద్యార్థిని సాదియాకు 4 బంగారు పతకాలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఈనెల 4 నుండి 13వ తేదీ వరకు సన్ సిటీ, సౌత్ ఆఫ్రికా దేశంలో జరిగిన కామన్ వెల్త్ పవర్ లిఫ్టింగ్ సబ్ జూనియర్, జూనియర్ పోటీల్లో కెఎల్ యు విధ్యార్థిని షేక్ సాదియా అల్మాస్ నాలుగు బంగారు పతకాలు కైవసం చేసుకుని రికార్డు సృష్టించారని వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్క్వాట్ 185 కిలోల బరువు పోటీలో ఒక బంగారు పతకం, బెంచ్ ప్రెస్ 95 కిలోల బరువులో రెండవ బంగారు పతకం, డెడ్ లిఫ్ట్ 180 కిలోల బరువులో మూడవ బంగారు పతకం సాదించగా ఓవరాల్ 460 కిలోల విభాగంలో నాలుగవ బంగారు పతకాన్ని సాదించినట్లు ఆయన తెలిపారు. కెఎల్ వర్శిటీలో ఎంబిఎ ద్వితీయ సంవత్సరం చదువుతున్న షేక్ సాదియా మొత్తం మీద నాలుగు బంగారు పతకాలను సాధించిదని తెలిపారు. సాదియాను వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి. పార్ధ సారధి వర్మ, వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ కె ఆర్ఎస్.ప్రసాద్, క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ తదితరులు సాదియాకు అభినందనలు తెలియజేశారు.



సాదియాను అభినందిస్తున్న కెఎల్ యు విసి డాక్టర్ జి.పార్ధసారధివర్మ తదితరులు

22న సామూహిక ఎలుకల నిర్మూలన

ప్రజాశక్తి-గుంటూరు : కృష్ణా డెల్టా పరివాహక ప్రాంతంలోని 14 మండలాల పరిధిలో ఈనెల 22న వరిపంటలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 1,62,555 ఎకరాల్లో వరి సాగుచేయటం జరుగుతుందని, ఈ పంటలో పిలకలను ఎలుకలు కొట్టేయటం వల్ల 20-25 శాతం దిగుబడి తగ్గుతున్నాయన్నారు. రైతులు ఎలుకల నివారణకు అనేక పద్ధతులు అవలంబిస్తున్నారని, అయితే సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. దీని కోసం ప్రతి రైతు సేవా కేంద్రం వద్ద బ్రోమోడైలిన్ విషపు ఎరను తయారు చేసి, రైతులకు వందశాతం సబ్సిడీపై అందచేయటం జరుగుతుందన్నారు. నూనె, నూకలు రైతులు సమకూర్చుకోవాల్సి ఉంటుందన్నారు. కావున రైతులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

కొత్త సీసాలో పాత సారా



వీక్షణం

తక్కువ ధరలకు నాణ్యమైన మద్యం విక్రయిస్తామన్న మాటలు ఆచరణలో అమలు కాలేదు. మద్యం దుకాణాల ద్వారా భారీ ఆదాయం రాబట్టుకున్న ప్రభుత్వం అందుకనుగుణంగా నాణ్యమైన సరుకు అందించలేకపోతుందన్న భావన వినియోగ దారులల్లో ఏర్పడింది. గత ప్రభుత్వంలో మాదిరిగానే ధరలు అధికంగా ఉన్నాయని వాపోతున్నారు. నాణ్యతపై పెదవి విరుస్తున్నారు. మరో వైపు మద్యం లైసెన్సు దారులకు అధికార పార్టీ నేతల నుంచి వత్తిడి ఏర్పడింది. దుకాణాలన్నీ స్థానిక అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే నడుస్తున్నాయి. లాటరీలో లైసెన్సులు ఎవరికి వచ్చినా తాము చెప్పినట్టే వ్యాపారం జరగాలన్న అధికార పార్టీ నేతల వత్తిడి అనివార్యంగా మారింది. మద్యం దుకాణాల చుట్టూ రాజకీయం నడుస్తోంది. గుంటూరు పల్నాడు జిల్లాల్లో మొత్తం 256 దుకాణాలకు 7086 దరఖాస్తుల రాగా ఒక్కో దుకాణానికి దరఖాస్తు ఫీజు రూ.2 లక్షల చొప్పున దాదాపు రూ.141కోట్ల దరఖాస్తుల రూపంలో ఆదాయం వచ్చింది. అలాగే లైసెన్సు ఫీజు రూపంలో గుంటూరు,పల్నాడు జిల్లాల నుంచి రూ.180 కోట్ల వరకు ఆదాయం సమకూరింది. గత ప్రభుత్వ హయంలో అధిక ధరలకు మద్యం విక్రయాలు జరిగాయని, నాణ్యత లేదని, మందు బాబుల ఆరోగ్యం పాడవుతుందని వాదన ప్రభలంగా విన్పించింది. కానీ ఇప్పుడు కూడా అదే రీతిలో అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నాయి. కేవలం చీప్ లిక్కరు రూ.99కి విక్రయిస్తున్నా రెండు బాటిల్స్ తాగితే తప్ప కిక్ ఎక్కడం లేదని వాపోతున్నారు. ఒకటికి రెండు తాగిన వాడికి ఆరోగ్యం పాడవకుండా మెరుగుపడుతుందా అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. మరో వైపు పరిపాలన వ్యవస్థపై మంత్రులు పూర్తిగా దృష్టి సారించడం లేదు. పల్నాడు జిల్లాకు మంత్రి లేరు. గుంటూరు జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా వీరిద్దరు నియోజకవర్గానికి పరిమితం అవుతూ రాష్ట్ర స్థాయిలో ఎక్కువగా సంబంధిత శాఖలపై దృష్టి పెడుతున్నారు. మరో వైపు ఇసుక సరఫరా మెరుగుపడలేదు. గతంలో మాదిరినే అధిక ధరలు పలకడం వినియోగదారులకు అసంతృప్తికి గురి చేస్తోంది. ప్రస్తుతం సాగర్‌కు వరద పెరగడం వల్ల రీచ్‌ల నుంచి ఇసుక తీయడం కష్టంగా మారిందని అధికారులు చెబుతున్నారు. జిల్లాలో అధికార పార్టీ నేతల దృష్టి అంతా మద్యం, ఇసుక చుట్టూ తిరుగుతున్నాయి. ఈ రెండింటిపై ఆదాయం, అక్రమార్జన అధికంగా వచ్చే అవకాశాలు ఎక్కువ గా ఉండటంతో నేతల దృష్టికి ఎక్కువగా వీటిపైనే కేంద్రీకృతం అయింది. అయితే నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ఇంత వరకు ఎక్కువ మంది దృష్టిసారించలేదు. వీటిపై కనీస సమీక్షలు లేవు. రాష్ట్ర స్థాయిలో ఇచ్చిన హామీల కన్నా తాము ఎమ్మెల్యేగా గెలిస్తే స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరిస్తాం అని ఇచ్చిన హామీలపై ఇంకా ఎమ్మెల్యేలు దృష్టి సారించడం లేదు. గత ప్రభుత్వంలో మాదిరిగానే ఇప్పటికీ అవే అక్రమాలు కొనసాగుతున్నాయి. రేషన్ సరఫరా మెరుగుపడటం లేదు.నిత్యావరసర వస్తువుల ధరలు నియంత్రించలేకపోతున్నారు. రేషన్ వాహనాల నుంచి బియ్యంకు బదులు వినియోగదారులకు సొమ్ములు ఇస్తున్నా పట్టించుకునే నాథుడు లేరు. ఉల్లిపాయలు, నూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు మొక్కుబడిగా తగ్గించినా నాణ్యత లేని వస్తువులను వ్యాపారులు అంటగడుతున్నారు. ఫ్రీడం సన్ ఫ్లవర్ అయిల్ రూ.124కి ఇస్తామని మంత్రి వద్ద హామీ ఇచ్చిన వ్యాపారులు, మాల్స్ నిర్వహకుల ఇతర నాసిరకం బ్రాండ్లను రూ.124కి విక్రయిస్తున్నారు. రూ.34కి ఉల్లిపాయలు కర్నూలు నుంచి వస్తున్న నాసిరకం సరుకు రైతు బజార్లలో విక్రయిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. రూ.48కి బియ్యం కూడా నాణ్యత లేదని చెబుతున్నారు.

(ఎ.వి.డి.శర్మ)

పట్టభద్రుల ఓటు నమోదులో నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-గుంటూరు

కృష్ణా, గుంటూరు నియోజకవర్గాల గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు గుంటూరు డిఆర్‌ఓకు పెద్ది రోజాను కోరారు. ఈ మేరకు యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, కెఎస్ లక్ష్మణరావు శనివారం డిఆర్‌ఓను కలెక్టరేట్‌లోని వారి ఛాంబర్‌లో కలిసి ఓటర్ల నమోదులో ఎదురవుతున్న సమస్యలను వినతిపత్రం ఆమె డిఆర్‌ఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ ఆఫ్‌లైన్ ఫారాలు స్థానిక ఎంఆర్‌ఓలకు మాత్రమే ఇవ్వాలని, కృష్ణా -గుంటూరు నియోజకవర్గాల పరిధిలో ఆధార్‌కార్డు కచ్చితంగా ఉండాలని, ప్రస్తుతం ఎక్కడ నివాసం ఉంటే అక్కడి ఎంఆర్‌ఓకు అందించాలని తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఏర్పడితే వాటిని తన దృష్టిలో తీసుకురావాలని, ఓటర్ల నమోదు ప్రక్రియలో సంఘాలుగా మీరు కూడా సహకరించాలని డిఆర్‌ఓ కోరారు. డిఆర్‌ఓను కలిసిన వారిలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ వి.హనుమంతరావు, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, యూటీఎఫ్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.కళాధర్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్‌కుమార్, ప్రచురణల కమిటీ సభ్యులు ఏ.గోపాలకష్ణ, శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.



డిఆర్‌ఓకు బొకే అందజేస్తున్న యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

భావవ్యక్తీకరణపై చలపతిలో సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో శనివారం ముఖాభినయం, భావ వ్యక్తీకరణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రముఖ సినీనటులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు జెన్నీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జెన్నీ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవాలంటే ప్రతి విద్యార్థి కమ్యూనికేషన్ స్కిల్స్, సరైన భావ వ్యక్తీకరణ పెంపొందించుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి కేవలం మార్పులపైనే కాకుండా ఇతర వ్యక్తిత్వ వికాస అంశాలపై దృష్టి సారించాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్, చైర్మన్ వై.వి.ఆంజనేయులు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ సుజిత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



జెన్నీని సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

ఇండియన్ జర్నల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్

ప్రధాన సంపాదకులుగా సూర్యదేవర విద్యాధర ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

ఇండియన్ జర్నల్ ఆఫ్ ఫార్మాస్యుటికల్ సైన్సెస్ ప్రధాన సంపాద కులుగా చేబ్రోలు ఫార్మసీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధర ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా విద్యాధర కాలేజిలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ 1939లో ఇది ప్రారంభించబడిందని, ఫార్మాస్యుటికల్ సైన్సెస్ విభాగాలకు సంబంధించిన సమీక్షలు, పరిశోధనా కథనాలు, షార్ట్ కమ్యూ నికేషన్లను ప్రచురించటానికి ఈ జర్నల్ పనిచేస్తుందని విద్యాధర తెలిపారు. గతంలో ఎస్‌పి ముఖర్జీ, ఎన్.ఎస్.భూన్వర్, ప్రొఫెసర్ ఖోరనా, డాక్టర్ జి.బి.రామశర్మ, ఎ.ఐ.మెహతా వంటి ప్రముఖులు సంపాదకులుగా వ్యవహరించారన్నారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన సంపాదక బాధ్యతలు తాను నిర్వహించటం గౌరవ ప్రధంగా భావిస్తున్నానని అన్నారు. పత్రిక ఉన్నతికి తాను కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ సిఎన్.శ్రీనివాస్, కళాశాల కోశాధికారి రాయపాటి గోపాలకృష్ణ తదితరులు విద్యాధరకు అభినందనలు తెలిపారు.



నియామక పత్రం అందచేస్తున్న ఎన్నికల అధికారి డాక్టర్ రావు వడ్లమూడి

వివిఐటిలో ఫెన్సింగ్ క్రీడా పోటీలు

ప్రజాశక్తి తెనాలి : జె.ఎన్.టి.యు కాకినాడ సెంట్రల్ జోన్ అంతర్ కళాశాలల క్రీడా పోటీలలో భాగంగా ఫెన్సింగ్ (పోరాటక్రీడ) పోటీలను వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నంబూరులో శనివారం నిర్వహి ంచారు. మూడు విభాగాలలో స్త్రీ, పురుషులకు నిర్వహించిన ఈ పోటీలలో 16 కళాశాలల నుండి 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు.పోటీలను జె.ఎన్.టి. యూ కె అంతర్ కళాశాలల టోర్నమెంట్ సెక్రటరీ డాక్టర్ జి.పి రాజు ప్రారంభించారు. ఈ పోటీలలో ఎస్.ఆర్.కే.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి ఎమ్ . వెంకటేష్, కిట్స్ కళాశాలకు చెందిన పి. సజన్ సిన్హా, మహిళలలో చలపతి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన కె. రత్నకుమారి ప్రతిభ కనబరిచి ప్రథమ విజేతలుగా నిలిచారు. విజేతలను వివి ఐటి అక డమిక్ డీన్ డాక్టర్ కె.గిరిబాబు, డాక్టర్ ఎన్. అరుణ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్.సౌరయ్య, డాక్టర్ ఎమ్ .గిరిధర్ అభినందించారు.

